నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 03 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

వీరభద్ర స్వామి ఆలయంలో కాటా దంపతుల పూజలు



నవతెలంగాణ-గుమ్మడిదల

శ్రావణమాసం పొలాల అమావాస్య చివరి సోమవారాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి వీరన్న గూడెం వీరభద్రస్వామి ఆలయంలో పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిన్నారం గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ డి రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింగా రావు, తాజా మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు, మునిగిన పొలాలు




నవతెలంగాణ-చౌటకూర్

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చౌటకూర్ గ్రామానికి చెందిన దమ్మి పద్మమ్మ ఇల్లు సగభాగం కూలిపోయింది. కాగా ఆ ఇంట్లో నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వర్షానికి సోమవారం అర్ధరాత్రి ఇల్లు గోడలు కూలిపోయాయి. ఇంట్లో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. అదేవిధంగా వర్షానికి పంటలు నీట మునిగి నష్టపోయామని రైతులు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పంటనష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

సింగూరులోకి భారీగా వరద నీరు

- మొన్నటి వరకు 14 టీఎంసీలే.. ప్రస్తుతం 19 టీఎంసీలకు చేరిక
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- సింగూరు, మంజీరా బ్యారేజిని సందర్శించిన మంత్రి, కలెక్టర్
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు







నవతెలంగాణ-పుల్కల్, సంగారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్దదైన సింగూరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. గత నెల రోజుల క్రితం ప్రాజె క్టులో 14 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండగా.. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు నాలుగు రోజు ల్లోనే 19 టీఎంసీ లకు నీటి నిల్వ చేరింది. ఇలాగే నాలగు రోజులు వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని అధికారులు చెబుతున్నారు. సోమవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 22036 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 401 క్యూసెక్కులుగా ఉన్నది. నీరు దిగాకు వెళ్తుంది అని ప్రాజెక్టు అధికారులు తెలిపారు ప్రాజెక్ట్ జలకళను సంతరించుకోవడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టును సందర్శించిన మంత్రి, కలెక్టర్..

జలకళను సంతరించుకున్న సింగూరు ప్రాజెక్టును వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెదక్ ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు సింగూరు అన్నారు. 30 టీఎంసీల సామర్థ్యం గల ప్రాజెక్టు నేడు జలకళను సంతరించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి.. సమమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా పిల్ల కాలువలకు గండిపడి ఇసోజీపేట గ్రామంలో కొంతమంది రైతులకు పంట నష్టం జరిగిందని.. వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మంజీరా బ్యారేజ్‌ను సందర్శన..

కలెక్టర్ క్రాంతి వల్లూరు, మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు . జిల్లాలోని ఆందోల్, న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికా రులు తరలించినట్లు తెలిపారు.సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసె క్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు. దాంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబ ంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల వరకు భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, ఇరిగేషన్ ఎస్ ఈ యేసయ్య, జిల్లా అడవి శాఖ అధికారి శ్రీధర్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 5న జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 5న ఉదయం 10 నుంచి 2 గంటల వరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి పి.అనిల్‌కుమార్ తెలిపారు. మొత్తం 990 ఖాళీలు ఉన్నాయన్నారు. ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ పాసై.. 18 నుంచి 20ఏండ్ల వరకు వయస్సు ఉన్న వారు అర్హులన్నారు. ఉద్యోగానికి ఎంపికైతే రూ.15 వేల నుండి రూ.20వేల వరకు వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా ఉపాధి కార్యాలయం ప్రాంగణం పాత వెలుగు ఆఫీస్, బైపాస్ రోడ్ సంగారెడ్డికి హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 08455-271010 ను సంప్రదించాలన్నారు.

సర్వే నంబర్ 740లో భూమి కొలతలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ గ్రామ శివారులోని 740 సర్వే నంబరులో పోరంబోకు భూమి కొలతలు చేయనున్నట్టు తహసీల్దార్ రాధ తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన భూకొలతలు చేపట్టనున్నట్టు తెలిపారు. 740 సర్వే నంబర్ చుట్టూ పక్కన ఉన్న 731, 732, 733, 741 సర్వే నంబర్లలోని పట్టాదారులు హాజరుకావాలని కోరారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండలంలోని గ్రామాలను రాయికోడు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమంపై రైతులకు ఎటువంటి అపోహాలు నమ్మొద్దని ఆధార్‌నంబర్‌లోని పేరు బ్యాంకు ఖాతాల్లో పాసు పుస్తకాల్లో రైతుల ఇంటిపేర్లు వేరువేరుగా ఉండటం వంటి సమస్యలు కారణంగా మాఫీ లిస్టులో పేర్లు లేకపోయినా వ్యవసాయ అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని వారు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు స్నేహ, రహమాన్, అంజన్న, రైతులు పాల్గొన్నారు.

జిన్నారంలో పొంగిపొర్లుతున్న చెరువులు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వివిధ గ్రామాల్లో గల చెరువులు గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు నిండుకుండలా మారి పొంగి పొర్లుతున్నాయి. ఈ మేరకు జిన్నారం తహసిల్దార్ బిక్షపతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ బృందం జిన్నారం మండలంలోని పలు చెరువు కుంటలను ప్రత్యేకంగా పరిశీలించారు. మండల కేంద్రమైన జిన్నారంతోపాటుగా వావిలాల నల్తూర్, ఊట్ల, గడపతారం కొర్లకుంట శివానగర్ మాదారం కొడకంచి చెరువుకుంటలను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చర్చికి మాజీ సర్పంచ్ లక్ష విరాళం



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండలంలోని చిన్నచేల్మెడ గ్రామ మాజీ సర్పంచ్ విజయభాస్కర్ చర్చికి తనవంతుగా రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. మున్ముందు కూడా సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్, వీరన్న, దత్తు గౌడ్, సంగన్న, యూత్ అధ్యక్షులు రుద్ర శ్రీధర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్టుల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు



నవతెలంగాణ-కొండాపూర్

మహిళా మార్టుల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నట్టు డీపీఎం శేఖర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి మహిళ వ్యవసాయ ఉత్పత్తిదారుకు ఏ విధంగా లాభసాటిగా తీస్తున్నారు. ఏ పంట కొనుగోలు చేస్తున్నారు.. రైతులకు ఎటువంటి స్కీములు అందుతున్నాయని.. ఎలా కొనుగోలు చేస్తున్నారని.. ఎంత ఖరీదుతో అమ్ముతున్నారని ఎంఎస్ఆర్ఎల్ఎం అగ్రికల్చర్ ఎక్స్పర్ట్ భారత కాలే మహారాష్ట్ర వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సరిత, ఎఫ్‌పిఓ సీఈఓ విజయరాజు, చైర్మన్ అంశమ్మ వైస్ చైర్మెన్ రాధా, వీఓఏలు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఎడ్ల పొలాల అమావాస్య పండుగను రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ పండగ సందర్భంగా ఎడ్లను విరాంజనేయ స్వామి దగ్గరకు తీసుకోని వెళ్లి పూజిస్తారు. ఈ సంప్రదాయం అనవాయితీగా వస్తున్నదని.. ఎన్ని యంత్రాలు వచ్చినా 'మా ఎద్దు సాటి రాదు' అని రైతులు చెబుతున్నారు. ఈ పండుగ రోజున రైతులు ఉపవాసం ఉంటూ సంధ్య సాయంత్రం ఇంటి వీధుల్లో తమ ఎడ్లను పూజించి నైవైద్యం పెట్టి తరువాత భోజనం స్వీకరిస్తారు.

శ్రీ ఉజ్జయిని మహంకాళి ఫలహారం బండిని ప్రారంభించిన మాజీ మంత్రి



నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని ఉజ్జయిని మహంకాళి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలు డిష్ రాజు, మహంకాళి అమ్మవారికి పలారం బండి ఊరేగింపు, కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరై, మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫలహారం బండిని ప్రారంభించారు. ఊరేగింపులో తెలంగాణ సాంప్రదాయాలు, బాణసంచా, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలు ఈ కార్యక్రమానికి హాజరైనారు. చేగుంట పట్టణ కేంద్రంలో పండగ వాతావరణం నెలకొన్నది. కులమతాలకతీతంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.చేగుంట పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, సోమ సత్యనారాయణ, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

చేపల వేటకు వెళ్లి జాలరి గల్లంతు

- ముమ్మరంగా గాలింపు చర్యలు
- లభ్యమవ్వని జాలరి సందిరి లక్ష్మన్ అచూకీ
- గాలింపు ప్రక్రియను పర్యవేక్షించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ, సీఐ









నవతెలంగాణ-బెజ్జంకి

చేపల వేటకు వెళ్లిన జాలరి గల్లంతైన సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సందిరి లక్ష్మన్ గ్రామంలోని తోటపల్లి ఆన్‌లైన్ రిజర్వాయర్ యందు స్థానిక ముదిరాజ్‌లతో కలిసి చేపల వేటకు వెళ్లారు. జోరుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఆన్ లైన్ రిజర్వాయర్ లోకి వరద ఉధృతి పెరగుతుండడంతో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. రిజర్వాయర్‌లోని నీరు ఔట్ ఫ్లో ద్వార వెళ్లడాన్ని గమనించిన జాలర్లు ఇంటికి వెళ్లడానికి సంసిద్ధమయ్యారు. పలువురు జాలర్లు ఆటోపై వెళ్లగా లక్ష్మన్ తన సైకిల్‌ను రిజర్వాయర్ బయటకు వెళ్లే కాల్వపై బ్రిడ్జి అవతలి వైపు నిలిపి వెనక్కు వచ్చి తిరిగి వెళ్లడానికి యత్నించే క్రమంలో బ్రిడ్జిపై వరద ఉధృతి పెరిగి గల్లంతయ్యాడు.

ముమ్మరంగా గాలింపు..

వరదలో గల్లంతైన జాలరి లక్ష్మన్ అచూకి కోసం సీఐ శ్రీను అగ్నిమాపక, స్థానిక పోలీసుల సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో ముమ్మరంగా గాలింపు ప్రక్రియ చేపట్టారు. ఘటన స్థలానికి కనుచూపు మేర వరద కాల్వలో గల్లంతైన జాలరి పాదరక్షలు లభ్యమైనట్టు అధికారులు గుర్తించారు. ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు

ఎమ్మెల్యే కవ్వంపల్లి

అధికార యంత్రాంగం జాలరి అచూకి కోసం చేపట్టిన గాలింపు చర్యలను మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం జాలరి గల్లంతైన ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వరద ఉధృతికి జాలరి సుందరి లక్ష్మన్ గల్లంతవ్వడం బాధకరమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రజల క్షేమం కొరకు అప్రమత్తంగా ఉండాలని ప్రసార మాధ్యమం ద్వార సూచించిందని ప్రభుత్వ సూచనలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు తదితరులు హజరయ్యారు.

వరద ఉధృతి తగ్గుముఖం పడితేనే..

అధికార యంత్రాంగం పలు మార్లు గాలింపు చర్యలు చేపట్టిన జాలరి అచూకీ లభ్యమవ్వలేదు. వరద ఉధృతి తగ్గుముఖం పడితేనే జాలరి అచూకీ లభ్యమయ్యే అవకాశాలున్నాయని అధికార యంత్రాంగం అంచనా వేస్తున్నారు.

త్రిబుల్ ఆర్‌లో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి

భూములు కోల్పోతున్న రైతులకు భూమివ్వాలి

వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో త్రిబుల్ ఆర్‌లో బలవంత భూసేకరణ వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. త్రిబుల్ ఆర్ భూసేకరణ కోసం రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం చూపు తున్నారని విమర్శిం చారు. డీపీఆర్ రిపోర్టు లేకుండా సంగా రెడ్డి, ఆందోలు ఆర్డీఓలు భూ సేకరణ పనులు ప్రారంభించడం విడ్డూరంగా ఉన్నదన్నారు. బలవంతంగా భూసేకరణ చేయటం ఆపాలన్నారు. రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో చెప్పకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం సరైనది కాదన్నారు. రెండు పంటలు పండే భూములను బలవంతంగా గుంజుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలని.. భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ,600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. రైతుల యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని నష్టపరిహారం ఎంత చెల్లిస్తున్నారో చెప్పాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రైతులు తరఫున పోరాటం చేస్తామన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి యం.నర్సింలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆమ్రపాలిని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రాపురం డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్లోని లోతట్టు ప్రాంతాలలో రోడ్లు అన్ని కొట్టుకు పోయాయని కావున అక్కడ సీసీరోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ వినతి పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

వైయస్సార్‌కు ఘన నివాళి...

దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జున్ నగర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ పుష్ప నగర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా అందరూ నెమ రు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



ఒకే కుటుంబంలో అన్నా, చెల్లెలు ఆత్మహత్య

- కుంటలో పడి చెల్లి కళ్యాణి ఆత్మహత్య.
- పురుగుల మందు సేవించి అన్న రమేష్ చికిత్స పొందుతూ మృత్యువాత.
- ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు.







నవతెలంగాణ-రాయపోల్

ఏడాది క్రితం అనారోగ్యంతో తల్లి మృతిచెందగా, తండ్రి ముగ్గురు పిల్లలు నివాసముంటున్నారు. కుంటలో పడి చెల్లి కళ్యాణి ఆత్మహత్య చేసుకోగా, పురుగుల మందు సేవించి అన్న రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇలాంటి హృదయ విషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన కాసులబాద్ శ్యామల-కిష్టయ్య దంపతులకు మహేష్, రమేష్, కళ్యాణి ముగ్గురు సంతానం. ఏడాది క్రితం కిష్టయ్య భార్య శ్యామల అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి కిష్టయ్య ముగ్గురు పిల్లలతో గ్రామంలో నివాసం ఉంటున్నాడు. కిష్టయ్య చిన్న కుమారుడు రమేష్ గత కొద్ది రోజుల నుంచి ఎలాంటి పని చేయకుండా గ్రామంలో ఖాళీగా తిరుగుతూ మద్యంకు బానిస అయ్యాడు. ఆదివారం ఉదయం కిష్టయ్య తన చిన్న కుమారుడు రమేష్‌ను ఎన్ని రోజులు ఇలా ఖాళీగా తిరుగుతావని మందలించాడు. ఇద్దరి మధ్యలో గొడవ జరుగుతుండగా కళ్యాణి మధ్యలో కలుగజేసుకొని అన్న రమేష్‌తో వాదన పెట్టుకుంది. మధ్యలో నువ్వెందుకు వస్తున్నావని రమేష్ చెల్లి కళ్యాణిని తిట్టాడు. దానితో మదనపడుతూ కళ్యాణి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు కళ్యాణి ఆచూకీ కోసం వెతికినప్పటికీ దొరకలేదు. ఆదివారం సాయంత్రం అన్న రమేష్ పురుగుల మందు సేవించాడు. గమనించిన స్థానికులు రమేష్‌ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం రమేష్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం రమేష్ మృతి చెందాడు. ఇదిలాఉండగా ఆదివారం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన కళ్యాణి(17) మృతదేహం సోమవారం సాయంత్రం గ్రామంలోని మసిరెడ్డి కుంటలో నీటిపై తేలగా, పశువులను నీళ్లు తాపడానికి తీసుకువెళ్లిన గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకి వెలికితీయగా కళ్యాణిగా గుర్తించారు. కిష్టయ్య భార్య మృతి చెందిన నాటి నుండి ఆర్థిక సమస్యలతో అప్పుడప్పుడు గొడవలు జరుగుతుండగా జీవితం మీద విరక్తి చెంది తన కూతురు కళ్యాణి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. రమేష్ మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. ఇదిలాఉండగా ఒకే కుటుంబంలో అన్న, చెల్లెలు ఆత్మహత్య చేసుకోవడం ఇందు ప్రియాల్ గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉండగా ముగ్గురు మృతిచెందగా తండ్రి కిష్టయ్య పెద్ద కుమారుడు మహేష్ మాత్రమే మిగిలారు.. యుక్త వయసులోనే అన్న, చెల్లెలు ఆత్మహత్య చేసుకోవడంతో తండ్రి సోదరుడు కన్నీరుమున్నీరు అవుతున్నారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. ఒకే రోజు అన్న చెల్లెలు మృతి చెందడంతో గ్రామంలో పూర్తిగా విషాదఛాయలు అలుముకున్నాయి

వర్షానికి కూలిన ఇల్లు.. ఒకరికి స్వల్ప గాయాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నారాయ ణఖేడ్ మండలం ఆకుల లింగాపూర్‌లో ఇల్లు కూలి ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఇంటి వెనుక నాగమ్మ వెంకయ్య దంపతులు కొడుకు యేసయ్య, కోడలు సునీతలతో కలిసి ఆకుల లింగాపూర్‌లో నివాసముంటున్నాడు. భారీ వర్షానికి ఆదివారం రాత్రి ఇల్లు కూలి సునీతకు స్వల్ప గాయాలయ్యాయి. మరోపక్క వెంకయ్య పక్షవాతంతో బాధపడుతు న్నాడు. యేసయ్య వ్యవసాయ కూలీ పనికి వెళ్తుంటాడు. వారిది నిరుపేద కుటుంబ మని ఎలాగైనా ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇల్లు నిర్మించి ఇవ్వాలి : కేవీపీఎస్

అకాల వర్షంతో ఇల్లు కూలిన నాగమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని.. ఇంటిని నిర్మించి ఇవ్వాలని కేవీపీ ఎస్ మండల నాయకులు రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. వారిది నిరుపేద కుటుంబమని ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు..

ఇల్లు కూలి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ ఇంటిని సందర్శించి.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ సస్పెన్షన్

కొల్చారం మెడికల్ ఆఫీసర్ రమేష్ కు షోకాజ్ నోటీస్

మరో ముగ్గురు సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు



నవతెలంగాణ-కొల్చారం

ఎలాంటి అనుమతులు లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు వైద్య సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. గత శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం పర్యటనలో భాగంగా మండల కేంద్రం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ సందర్శించిన క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌తో పాటు మరో నలుగురు సిబ్బంది విధులకు గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ సీరియస్ అయినట్లు తెలుస్తుంది. కలెక్టర్ పర్యటనలో విధి నిర్వహణలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు గైర్హాజరైన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌కు షోకాజ్ నోటీస్ అందజేస్తూ మరో నలుగురి వైద్య సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్, హర్ష రజిత, పెంటయ్యలను విధుల నుంచి తొలగిస్తున్నట్లు సోమవారం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

నారింజ డ్యామ్‌ను పరిశీలించిన అదనపు, ట్రైనీ కలెక్టర్లు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని కొత్తూరు(బి) గ్రామ పరిధిలో గల నారింజ డ్యాంను ట్రైనీ కలెక్టర్ మనోజ్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాధురిలు సోమవారం పరిశీలించారు. ఏకధాటిగా పడుతున్న వర్షాల వల్ల డ్యాంపై భాగం నుంచి ఏ స్థాయిలో వరద నీరు వస్తున్నది.. ఎన్ని క్యూసెక్కులు నీరు బయటికి వదులుతున్నారో అనే అంశాల గురించి సంబంధిత శాఖ అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజు, తహసీల్దార్ రమేష్, ఇరిగేషన్ శాఖ డీఈ వెంకటరెడ్డి ఏఈ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

మంగళవారం | 03 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఎల్గోయిలో కూలిన ఇంటిగోడ





నవతెలంగాణ-ఝరాసంగం

గత మూడ్రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం ఎల్గోయి పల్లిలో బెగరి గైనమ్మకు చెందిన ఇంటిగోడ కూలిపోయింది. ఇంటి బయట గోడ కూలి పోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అదే బయట పక్క కాకుండా.. ఇంట్లో వైపు ఉంటే కూలి ఉంటే ప్రాణ నష్టం జరిగేదని అధికారుల ముందు గైనమ్మ వాపోయారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో సుధాకర్, ఎంపీటీసీ సంగీత గుండప్పతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంట్లో ఉండొద్దని సురక్షిత ప్రాంతంలో ఉండాలని కుటుంబం సూచించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామనిహామీ ఇచ్చారు. ఆయనవెంట సూపరిండెంట్ రాములు, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, అంగన్వాడి టీచర్ రినమ్మ తదితరులు ఉన్నారు.

కంగ్టి కేజీబీవీ ఉపాధ్యాయురాలికి ఉత్తమ టీచర్ అవార్డు



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వీరమణి జిల్లా ఉత్తమ టీచర్‌గా ప్రభుత్వం ఎంపిక చేసింది. దాంతో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్టు వీరమణి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లుడుతూ.. పద్నాలుగు ఏండ్లుగా కంగ్టి కేజీబీవీలో పనిచేసి బదిలీపై వెళ్తున్న క్రమంలో ఈ అవార్డు రావడం వల్ల.. మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఆమెకు ఈ అవార్డు రావడంతో విద్యార్థులు, ఉపాధ్యులు, అభినందనలు తెలిపారు.

వాహనాల దొంగలు అరెస్ట్..

నవతెలంగాణ-జహీరాబాద్

వాహనాలను దొంగతనం చేసే ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణంలోని పరంపర స్వీట్ హౌస్ ఎదుట మెయిన్ రోడ్డుపై సోమవారం రోజున పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అయితే ఆ సమయంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు ముగ్గురు వ్యక్తులు వేరువేరుగా మూడు బైక్‌లపై వెళ్తున్నారు. అనుమానం రావడంతో వారిని అదుపులో తీసుకుని.. విచారించగా బైక్‌లకు సంబంధించిన డాక్యుమెంట్లు వారి వద్ద లేనట్టు తేలింది. దాంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాయికోడ్ మండలంలోని శంషాబాద్ గ్రామానికి చెందిన మచ్చూరి వినోద్ కుమార్, బాబుమోహన్ కాలనీకి చెందిన రహీం, జహీరాబాద్ పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన మహమ్మద్ షఫీ అనే ఆ ముగ్గురు వ్యక్తులు.. ఆరు నెలల నుంచి సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ పట్టణాల్లో 25 మోటార్ సైకిళ్లు ఒక ఆటో దొంగలించినట్టు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 25 మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో వర్షానికి డ్రైనేజీల నుంచి రోడ్లపైకి వచ్చిన చెత్తాచెదారాన్ని సోమవారం ఉదయమే సిబ్బందితో తొలగింపజేశారు. అనంతరం వర్షానికి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కొండాపూర్

అల్పపీడనం కారణంగా కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా కొండాపూర్, సదాశివపేట్, గుమ్మడిదల్లి సర్కిల్ పరిదిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావొద్దని సీఐ చంద్రయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారని, ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని సూచించారు. చెట్ల కింద, శిథిలావస్థ భవనాల్లో ఉండొద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్‌లను ముట్టుకోవద్దన్నారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసు కుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన వెంటనే సమాచారం ఇవ్వా లని కోరారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నదని.. కాబట్టి అప్రమత్తంగా వెళ్లాలన్నారు.

మంజీరా నదికి వరద నీరు

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మనూర్ మండలంలోని పలు గ్రామాల పరివాహక ప్రాంతం లో ఉన్నా మంజీరా నదికి వరద నీరు భారీగా చేరుతున్నది. గత మూడు రోజులుగా ఎగువ ప్రాంతమైన కర్ణాటకలో కుండా పోత వర్షాలు కురుస్తుండడంతో.. వాగులు పొంగి మంజీరా నదిలోకి వరద చేరుతున్నది. గత రెండు నెలల వర్ష కాలంలో కురిసిన దానికంటే ప్రస్తుతం కురిసిన వర్షమే అధికంగా ఉండడం గమనార్హం. ఇన్ని రోజులు వెలవెలబోయిన నది ఒకేసారి వరద నీటితో నిండు కుండలా దర్శనమిస్తుండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-రాయికోడ్

ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని శిరూర్ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. శిరూర్ గ్రామానికి చెందిన మంగలి సంగమేశ్వర్ గతనెల 29న ఉదయం 4 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద విచారించగా ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో అతని సోదరుడు మంగలి శివకుమార్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా సంగమేశ్వర్ ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు మెరూన్ కలర్ షర్ట్, యాష్ కలర్ ప్యాంటు, తెలుపు ఆఫ్ బనియన్ ధరించినట్టు అతని బంధువులు తెలిపారు. ఎత్తు అంజాల 5.6పీట్లు, కుడి చేయి మడి మీద పై పుట్టుమచ్చ, ఛామనచాయ రంగు కలిగి ఉంటాడన్నారు. ఎవరికైనా ఈ వ్యక్తి కనిపిస్తే సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

టీపీటీఎఫ్ మండల సర్వసభ్య సమావేశం





నవతెలంగాణ-కంది

టీపీటీఎఫ్ కంది మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని మం డల శాఖ అధ్యక్షులు జనా ర్ధన్ ఆధ్వర్యంలో కాశీపూర్ గ్రామంలో గల టీఎంఆర్ఎస్ స్కూల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు కాజ్రొద్దీన్, సంజీవయ్య, సోమ శేఖర్, లక్ష్మయ్య యాదవ్, సునీతా ఖన్నా, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో మండ లంలోని పలు ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యల గురించి చర్చించి పలు తీర్మానాలు చేశారు. కంది మండలంలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ అకాల మరణం పొందిన ఉపాధ్యాయులు కిషోర్, కిష్టయ్య, సుదర్శన్‌లకు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టి మౌనం పాటించారు. అనంతరం సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండలాధ్యక్షుడిగా సిద్దేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రంలో అంతర్జాతీయ చిరంజీవి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ క ట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సుధాకర్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని రక్తదానం, నేత్రదానం, అవయవదానం గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. హెచ్ ఐవి, ఎయిడ్స్ పేషంట్స్‌కు ప్రతీనెలా పౌష్టిక ఆహారం ఇస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో డయాలసిస్ పేషంట్స్‌కు అన్ని విధాలా సహాయం చేస్తామన్నారు. స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు సేవలు అందిస్తున్న బాలు, నవీన్, ఆరోగ్యమిత్ర నరసింహులుకి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో బాలు, నవీన్, నరసింహ తయబ్, అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరపాలి

- వినాయక నవరాత్రులు, మిలాద్ ఉన్ నబి వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి
- మట్టి వినాయకుల ప్రతిమలు ప్రతిష్టించాలి
- ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి
- శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక నవరాత్రి వేడుకలు, మిలాద్ ఉన్ నబి వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో వివిధ మత సంఘాల నాయకులు, పోలీసు రెవెన్యూ విద్యుత్తు నీటిపారుదల శాఖల అధికారులు సంబంధిత శాఖల అధికారులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 7 నుంచి 11 రోజుల పాటు జరిగే వినాయక నవరాత్రి వేడుకలు, 17వ తేదీన జరిగే మిలాద్ వున్ నబి వేడుకలు శాంతియుత వాతా వరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ మత సంఘాల నాయకుల అభిప్రాయాలను కలెక్టర్, ఎస్పీ రూపేష్‌లు తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని రోడ్లపై ఉన్న గుంతలను ఆర్అండ్‌బి శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు నీటిపారుదల శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు. వినాయక నిమజ్జనాలు జరిగే ప్రాంతాల్లో ఏర్పాటు క్రేన్ల ఏర్పాటు ఇలాంటివి చేపట్టాలన్నారు. వినా యక నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా షీ టాయిలెట్లు ఏర్పాటు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు తాగునీటి సరఫరా ఇలాంటివి చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులు, కలెక్టర్ సూచించారు. నవరాత్రుల సందర్భంగా చేపట్టే బందోబస్తు వివరాలను ఎస్పీ వివరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత నమూనాలో వినాయక మండపాల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవాలని వినాయక మండపాల వద్ద అవాంఛనీయ సంఘటన జరగకుండా వినాయక మండపాల నిర్వాహకులు ప్రతిరోజు రాత్రి కాపాలా ఉండాలన్నారు. నైట్ డ్యూటీ పెట్రోలింగ్‌కు వచ్చే పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ సూచించారు. అవాంఛనీయ సంఘటన జరగకుండా అడుగడుగున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపనున్నట్లు ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాల శోభాయాత్రలు విద్యుత్ వైరులు విగ్రహాలను తరలించే వాహనాలకు తగలకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. మట్టి విగ్రహాల ఆవశ్యకతను తెలిపేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు వివిధ మత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ధరలు తగ్గించాలని సీపీఐ నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

నిత్యసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలనే జాతీయ కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి.. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు. అలాగే సంగారెడ్డి పట్టణంలోని 29వ వార్డు మార్క్స్ నగర్‌లో పేదల ఇండ్లను కాపాడాలని, పట్టాలిచ్చి రెగ్యుల రైజేషన్ చేయాలని, ఇరిగేషన్ కాలువకు శాశ్వత పరిష్కారం చూపాలని, బస్తీలో నెలకొన్న రోడ్లు మురికి కాలువల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు పన్యాల వజీర్ బేగ్, కార్యవర్గ సభ్యులు తాజు ద్దీన్, రెహమాన్, వినోద, కౌన్సిల్ సభ్యులు షఫీ, రమేష్, కాశీనాథ్, అనురాధ, శంకరప్ప, ముజాహిద్, మల్లేష్, శంకరయ్య, రజియా, శోభ, పోచమ్మ, షాబుద్దీన్, నిర్మల, హరిదా బేగం, హాసిన, మల్లమ్మ, యాదమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

- ప్రజలను విష జ్వరాల నుండి కాపాడాలి
- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌ఓకి వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో విషజ్వరాలు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించి.. ప్రజల ప్రాణాలు కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహులు కోరారు. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్ఓ అధికారి గాయత్రిదేవికి సోమవారం వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా ఎం.నర్సిములు మాట్లాడుతూ.. అధిక వర్షాలకు తోడు దోమల బెడదతో ప్రజలకు విష జ్వరాలు సోకుతున్నాయని.. ప్రజలను కాపాడే బాధ్యత ప్రభు త్వానిదేనన్నారు. అనేక చోట్ల పారిశుధ్య లోపం వలన దోమ లు, ఈగలు పెరగడం ప్రజలను కుట్టడం వలన విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. విష జ్వరాల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సరైన డాక్టర్లను, నర్సులను 24 గంటలు అందు బాటులో ఉంచి, రక్త పరీక్ష కేంద్రాలను,మందులను సరిపడ ఉంచాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. అవస రమైనచోట మెడికల్ క్యాంపులను నిర్వహించి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్,కేవీపీఎస్ నాయకులు మహేష్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

డంపింగ్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాల్టీలో దాదాపు 2 లక్షల మంది సంగారెడ్డి పట్టణంలో నివాసముంటున్నారన్నారు. సంగారెడ్డి పట్టణంలో ప్రతీరోజు 45 టన్నుల నుంచి 50 టన్నుల వరకు చెత్త సేకరణ చేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో చెత్త సేకరిస్తున్న ఆటో కార్మికుల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నెల దగ్గరికి రావడంతో డబ్బులు లేక చెత్త ఆటో కార్మికుల కుటుంబాలు ఇబ్బంది పాలవుతున్నారు. ప్రభుత్వాలు మారినా.. సంగారెడ్డి డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరం కావడం లేదన్నారు. డంపింగ్ యార్డ్ లేకపోవడంతో సంగారెడ్డి చెత్త ఎక్కడిక్కడే నిలిచిపోతున్నదన్నారు. గత 15 ఏండ్లుగా డంపింగ్ యార్డ్ లేక సంగారెడ్డి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డంపింగ్‌యార్డ్ సమస్య మీద పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెత్త ఆటో యూనియన్ నాయకులు లకం, దుర్గయ్య, రాజేష్, మధు, మల్లేశం, రాము, వీరేశం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్‌ఆర్ రైతులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-జోగిపేట

ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో రీజినల్ ఔటర్ రింగ్ రోడ్డు(ట్రిబుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న రైతులకు చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితులలో కలిసి సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో జోగిపేట ఆర్డిఓ పాండుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. సర్వే చేయకుండానే ఎవరి భూమి ఎంత పోతుందో తెలుపకుండానే భూములు లాక్కోవడం తగదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొత్తం భూమి కోల్పోతున్న పేద రైతులకు భూమికి బదులు భూమి చెల్లించాలని ప్రస్తుతం ఉన్న రేట్‌కు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూములు ఎంత పోతు న్నాయో స్పష్టం చేయాలని రైతులు కోరుతున్నారన్నారు. సింగూరు, మంజీరా పరిహాక ప్రాంతంలో రైతులు సాగు చేసుకుంటున్న భూముల నుంచి రింగ్ రోడ్డు వేయడం సమంజసం కాదన్నారు. ఏడాదికి రెండు పంటలు సాగు చేసుకునే రైతులకు ఆదాయం నష్టం జరుగుతుందని, ప్రభుత్వం రైతుల పట్ల ఆలోచించి ఆదుకోవాలని కోరారు. లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించండి మహాప్రభో..?

- ముక్కుపుటాలు అదిరిపోతున్నయ్..
- సమస్యను పరిష్కరించండి : స్థానికులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ నుంచి కృష్ణారెడ్డిపేటకు వెళ్లే ప్రధాన రహదారి వెంట పటేల్‌గూడ, కృష్ణారెడ్డిపేట, ఐలాపూర్‌తో పాటు చుట్టూపక్కలా గ్రామాల్లోని కాలనీవాసులు చెత్తను భారీగా అక్కడికి తెచ్చి వేస్తున్నారు. దీంతో రోజురోజుకీ చెత్త పేరుకుపోతోంది. అటుగా వెళ్లాలంటేనే.. దుర్వాసనకు ముక్కు పగిలిపోతోంది. నెలలు గడుస్తున్నా అక్కడి నుంచి చెత్త తరలించకపోవడంతో స్థానికులు, అటుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్పందించాల్సిన పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధుల కాలం కావడం దీనికితోడు అధికారులు, సిబ్బంది ఇది మా పరిధి కాదంటే.. మా పరిధి కాదంటూ ఒకరిపై మరొకరు చెప్పుకుంటున్నారని మండిపడుతున్నారు. ఇదిలావుంటే.. సమీప కాలనీల్లో నివసించే వారంతా దాదాపుగా ఉన్నత విద్యావంతులు, ఉద్యోగస్తులే.. అయినా ఇష్టం వచ్చినట్టు చెత్తను ఇక్కడ పడేసిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం లేకపోలేదు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు, డీపీఓ, డీఎల్‌పీఓ తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఆగని వానలు.. రైతులకు తప్పని తిప్పలు

- మామిడి వాగు వద్ద రాకపోకలు బంద్..
- ప్రతీసారి ఇదే దుస్థితి
- అధికారుల తీరుపై స్థానికుల మండిపాటు





నవతెలంగాణ-న్యాల్ కల్

మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఝరాసంఘం, న్యాల్‌కల్ మండలాలకు అనుసంధానమైన రేజింతల్ ఏల్గోయి రోడ్డుపై గల మామిడి వాగు వద్ద.. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ప్రతీసారి ఇదే దుస్థితి ఎదురవుతున్నదని.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. గతంలో మామిడి వాగు దాటుతుండగా ఓ వ్యక్తి మృతి చెందిన విషయం విధితమే. అయినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శిథిలావస్థలో కల్వర్టు ప్రమాదంగా మారిందని.. ఆర్అండ్‌బి అధికారులు పరిశీలించి వెంటనే నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

వాగులను పరిశీలించిన అధికారులు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రమాదకరంగా మారిన చెరువులను రెవెన్యూ , పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు జరగకుండా సహాయక చర్యలు తీసుకున్నారు. పలుచోట్ల బారికేడ్లు, కంచెలు వేసి రాకపోకలు బంద్ చేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ భూపాల్, ఎంపీడీవో సురేష్, ఇరిగేషన్ అధికారులు జనార్దన్ రావు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


నీట మునిగిన పంటలను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-జహీరాబాద్

ఏకధాటి వర్షాలతో దెబ్బతిన్న, నీటమునిగిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ బిక్షపతి మాట్లాడుతూ. దెబ్బతిన్న నష్టపోయిన పంటలను అంచనా వేస్తున్నామన్నారు. నారింజ పరివాహక ప్రాంతాల్లోనీ కోహిర్, జహీరాబాద్, ఝరాసంఘం మండలాల్లో గల నాగిరెడ్డిపల్లె, కవేలి, దిగువాల్ ,రంజోల్, పస్తాపూర్, మాచునూర్,రాయపల్లిడి, అల్గోల్ పొట్పల్లి, కొత్తూరు బి గ్రామాల పరిధిలో ఇప్పటివరకు పత్తి, సోయా, కంది, మినుములు, మొక్కజొన్న పంటలు సుమారు 480 ఎకరాల్లో దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చావన్నారు. ఆయా గ్రామాల్లో ఏవోలు ఏఈఓలతో కలసి పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. పూర్తి స్థాయి అంచనా వేసేందుకు రెండ్రోజుల సమయం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు చాకలి కృష్ణ, భద్రేశ్వర్, గాజుల అశోక్, ఇసాం, పాండురంగ రెడ్డి, చింటూ, నర్సింలు, వీరన్న పాల్గొని తాము సాగు చేస్తున్న పత్తి, సోయా, కంది, పెసర, మినుము తదితర పంటలు నీట మునిగి నష్టపోయామని గోడు వెల్లబోసుకున్నారు.

శ్రావణమాసం ముగింపు పూజలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మల్గి గ్రామంలో గల నవనాథ సిద్దేశ్వర ఆలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, ఆలయ కమిటీ సభ్యులు భీమన్న, విట్టల్, జైపాల్ రెడ్డి, మాణిక్, అంబాజీ, సురేష్ గౌడ్, నరసప్ప, మహేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి







నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మర్చిపోలేమన్నారు. ఆరోగ్యశ్రీ, దేశంలోనే మొట్టమొదటగా ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత వైయస్సార్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ శంకర్ సెట్, కౌన్సిలర్లు హనుమండ్లు, రామకృష్ణ సద్దాం నర్సిలు, వివేకానంద, మాజిద్ మండల అధ్యక్షులు తాహేర్, పండరిరెడ్డి మాజీ ఎంపీటీసీ, ముంతాజ్ సెట్, శంకర్ ముదిరాజ్, సంగమేశ్వర్ సెట్,పెరుమాళ్ గౌడ్,దిల్ దర్ ఖాన్, గంగా రెడ్డి,అర్జున్,ఆశం అలి,శంకర్ నాయక్, సత్యం సెట్, సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తి శేషులు వైఎస్ ఆర్ వర్ధంతిని తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలో సోమవారం ఘనంగా జరిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ప్రభాకర్ రెడ్డి అధ్యర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో నాయకులు వాజిద్, అరున్ గౌడ్, బాబుగౌడ్, మురళి, శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, జాశివ, శ్రీనివాస్, బాల్రాజ్, మహేష్, లడ్డు శ్రీను, తూర్పు శ్రీను, సురేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, రంగ సురేష్, చందర్, దుర్గేష్, హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



సత్యసాయి బాబా ఆలయంలో పూజలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట శ్రీ సత్య సాయి బాబా మందిరంలో శ్రావణ మాస ముగింపు సందర్భంగా సోమవారం పూర్ణాహుతి, పర్తి యాత్ర కృతజ్ఞత సమావేశం, లక్ష్మి గణపతి హెూమం విశేష పూజలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప ఉపేందర్ దంపతులు, ముదిరాజు మహాసభ జిల్లా మహిళా విభాగమ అధ్యక్షు రాలు నిర్మల లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పర్తి యాత్ర లో సాంస్కృతిక ప్రద ర్శన నిర్వహించిన చిన్నారులకు సత్య సాయి సేవ సమితి బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ డి బి. నాగభూషణం, నాయకులు చాపల వెంకటేశం, నర్సింలు, రాములు, పాండు, సంగా గౌడ్, సదాశివ గౌడ్, నాగేందర్, జక్కుల మల్లేశం, విజయ్ కుమార్ నిర్వాహకులు క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వివరాల సేకరిరణ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రైతు రుణమాఫీ కానీ వారి నుంచి రైతుల వివరాలను సోమవారం పెద్ద శంకరంపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రుణమాఫీ కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. రైతు కుటుంబ సభ్యుల మొత్తం వివరాలను ఆధార్ కార్డు పట్టా పాస్ పుస్తకం. బ్యాంకు ఖాతా పుస్తకం తదితర పూర్తి వివరాలను సేకరించిన అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలంలో రైతుల నుంచి 175 దరఖాస్తులు స్వీకరించినట్లు వారు పేర్కొన్నారు. రైతు ఆధార్‌లోని పేరు, రైతు రుణ ఖాతాలోని పేరు వేరు వేరుగాఉన్న రైతులు తమ పంట రుణం వున్నా బ్యాంక్‌లో సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత్, మమత, అఖిల్, హుస్సేన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు కాలువలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్




నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పెద్ద చెరువులోకి నీరు వచ్చే కాలువలను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సోమవారం పరిశీలించారు. పురపాలక సంఘ పరిధిలోని పెద్ద చెరువుకు వచ్చే వరద కాలువ కొన్ని సంవత్స రాలుగా నిర్లక్ష్యానికి గురై పిచ్చి మొక్కలు పొదలతో నిండిపోవడం వల్ల నీరు సాఫీగా వెళ్లడం లేదని చుట్టూ ప్రక్కల ప్రజలు తెలియజేయడంతో వెంటనే స్పందించిన వారు హిటాచి సహాయంతో కాలువలో ఉన్న చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు ఉమర్, బొల్లు నాగులు, సత్యనారాయణ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మట్టి తొలగించే బాధ్యత పంచాయతీ అధికారులదే

- ఇరిగేషన్ ఏఈ కుషాల్




నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో గడిం చెరువులోకి వెళుతున్న కట్టు కాలువ మట్టి తొలగించే బాధ్యత గ్రామపం చాయతీ అధికారులదేనని నీటిపారుదల శాఖ ఏఈ కుశాల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గడిం చెరువు కట్టు కాలువలో వర్షపు నీరు వచ్చినట్లయితే కాల్వ మట్టి తీయించే బాధ్యత ఇరిగేషన్ అధికారులదేనని అన్నారు. కానీ మండల కేంద్రంలోని ఇండ్లలో నీరు మురికి నీరు డ్రైనేజీ నీరు కట్టు కాలువలో పడుతుంది కాబట్టి గ్రామపంచాయతీ అధికారులదే బాధ్యత అన్నారు. ఇండ్లలోని డ్రైనేజీ నీరు కట్టుకలువలో పడుకుంటా చేసినట్లయితే కట్టు కాలువ లో మట్టి తీపిస్తానన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గడిం చెరువు కట్టు కాలువలోనిమట్టినీ గ్రామపంచాయతీ అధికారులే కాలువను సాఫ్ చేయించాలన్నారు.

మండలంలో 11.36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

- పలు గ్రామాల్లో భారీ వర్షాలకు కూలిన గృహాలు



నవతెలంగాణ -పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలో ఆదివారం నుంచి సోమవారం వరకు 11.36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చెరువులలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో నిండుకుంటున్నాయి. కాగా భారీ వర్షాలకు పెద్ద శంకరంపేట; గొట్టిముక్కుల, చిలపల్లి, రామోజీ పల్లి, నారాయణ పల్లి, తదితర గ్రామాలలో పలు గృహాలు పాక్షికంగా కూలిపోయాయి. తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఆర్ఐ శరణప్ప ఆయా గ్రామాలలో కూలిన గృహాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని పేర్కొన్నారు.

అలుగు పారుతున్న హకీంపేట్ డ్యాం


- ముదుస్తున్న అన్నదాతలు



నవతెలంగాణ-వెల్దుర్తి

గత మూడు రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షానికి వాగులు, వంకలు, గలగల పారుతున్నాయి. మాసాయిపేట మండల పరిధి హక్కింపేట డ్యాం నిండుకుండను తలపిస్తూ అలుగు పోస్తుంది. సోమవారం చిరుజల్లులకు ఇంట్లో నుంచి బయటకు రానివ్వడం లేదని మరికొందరు అంటున్నారు. హల్దీ వాగుపై నిర్మించిన అన్ని చెక్ డ్యాములు అలుగు పోస్తున్నాయి. పాత పెంకుటిన్లు సగభాగం వరకు కూలిపోయాయి. రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై కూలిపోయే ప్రమాదకరంగా ఇంట్లో నుంచి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరో రోజు పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇండ్లకే పరిమితమయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి గ్రామాల్లో జరిగే ప్రమాదాలు పాత ఇల్లు కూలిపోవడం వంటి వాటిని ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ అప్లోడ్ చేస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.

అలుగు పారుతున్న మల్కా చెరువు మత్తడి



నవతెలంగాణ-నిజాంపేట

భారీ వర్షాలకుమండల కేంద్రం లోని మల్కా చెరువు మత్తడి అలుగు పారుతున్నది. మండలంలోని అతిపెద్ద మత్తడిగా చెప్పవచ్చు. మత్తడి పారుతున్నప్పుడు చూడడానికి చుట్టుముట్టు గ్రామాల ప్రజలు చూసి వెళ్తారు. ఈ మత్తడి పారటంతో మండలంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చేపలు పట్టడానికి బెస్తవారు మత్తడి దుంకినన్ని రోజులు చేపలు పడతారు. చెరువులు నిండుకుండలా నిండడంతో గ్రామ రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువకులు గుంపులు గుంపులుగా వచ్చి సెల్ఫీలు దిగుతున్నారు.


కూలిన ఇల్లు తడిసిన నిత్యవసర సరుకులు బతికేదేట్ల?



నవతెలంగాణ-నిజాంపేట

భారీ వర్షాలకు మండల కేంద్రానికి చెందిన గరుగుల రాజయ్య ఇల్లు ఆదివారం రాత్రి కూలిపోయింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. నిలువ నీడ లేదు తిందామంటే తిండి లేదు బతికేది ఎట్లా అంటూ బాధితుడు వాపోతున్నాడు. ఇంటిలో బియ్యము ఉప్పులు పప్పులు నిత్యావసర సరుకులు పూర్తిగా నీటిమయం కావడంతో చాలా ఇబ్బందిగా ఉందన్నారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అనంతరం ఆర్ఐ గంగాధర్ గౌడ్, కూలిన ఇల్లును పరిశీలించారు. జరిగిన నష్టం గురించి పై అధికారులకు తెలియజేస్తానన్నారు. రాజయ్య భార్య లక్ష్మి ప్రభుత్వం నుంచి ఎలాగైనా సహాయం అందేలా చూడాలని ఆర్ఐని వేడుకున్నారు.


అకాల వర్షాలతో అలుగులు పారుతున్న చెరువులు



నవతెలంగాణ- కొల్చారం

గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయి. పైతర గ్రామ పటేల్ చెరువు, పించెరువు నిండుకుండలా మారి అలుగులు పారడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటల వద్ద నీటి ప్రవాహం పెరగడంతో చేపల వేట కోసం మత్స్యకారులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇదిలా వుండగా కొన్ని ప్రాంతాల్లో వరద ఉధృతంగా ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

ఘనంగా గోపాల కాల్వల కార్యక్రమం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆఖరి శ్రావణ సోమవారం సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గోపాల కాల్వలు(ఉట్టి కొట్టే కార్యక్రమం) నిర్వహించారు. ఉదయాన్నే స్థానిక ఈశ్వరాలయంలో స్వామీవారికి లింగాభిషేకం, నవగ్రహ పూజా, నైవేద్యం సమర్పణ, హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా గోపాల కాల్వలు ఊరేగించి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వాడలన్నీ భక్తి పారవశ్యంతో సంధడిగా మారింది. భజన, భక్తి గేయాలతో పాపన్నపేట గ్రామం మారుమ్రోగింది. అనంతరం ఈశ్వరాలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు కొడపాక శివశంకర్, తూర్పు నగేష్, వల్ల దేశీ శ్రీనివాస్, మల్లేశం, టైలర్ కిస్టయ్య, రంగయ్య తూర్పు రాములు, కల్లేటి యుగంధర్, కొడపాక దుర్గేష్, పల్లె లక్ష్మణ్, పల్లె సంగమేశ్వర్, పల్లె రాములు, పల్లె రాజు, పడిగే శ్రీకాంత్, పల్లె దుర్గా ప్రసాద్, పల్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కొప్పోల్ దేవాలయం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రావణమాసం ఆఖరి సోమవారం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. స్వయంభు లింగంగా వెలసిన ఉమా సంగమేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ఆలయ సమీపంలోని కోనేటిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక జలాభిషేకాలు పత్రి పూజ అన్న పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంతో పాటు పరిసర ప్రాంతాలైన అల్లాదుర్గం, టేక్మాల్, నిజాంపేట్, నారాయణఖేడ్, కల్హేర్, రేగోడు, తదితర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ పెద్ద శంకరంపేట రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. మల్లేష్

నవతెలంగాణ-తూప్రాన్

నవంబర్ 2,3 తేదీలలో తూప్రాన్‌లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను నిర్వహించనున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. మల్లేష్ తెలిపారు. తూప్రాన్‌లోని శివశివానీ ఫంక్షన్ హాల్‌లో 15వ మహాసభల ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో సీపీఐ((ఎం) 15 వ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం సీపీఐ((ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. మల్లేష్ మాట్లాడుతూ నవంబర్ 2,3 తేదీలలో తూప్రాన్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. బీజేపీ నిర్వహిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక, కార్మిక విధివిధానాలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో సీపీఐ(ఎం) పోరాటాలను నిర్వహిస్తుందని తెలిపారు. అదేవిధంగా మెదక్ జిల్లాలో కూడా భూ సమస్యల పరిష్కారానికి, పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర పార్టీకి ఉన్నదన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో మెదక్ జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవనంలో క్వారెంటెన్ కేంద్రం పెట్టి ప్రజలకు కార్మికులకు సేవ చేశామన్నారు. సీపీఎం పార్టీ కేవలం ఒక్క పోరాటాల పార్టీ మాత్రమే కాదని, ప్రజాసేవ కోసం పనిచేసే పార్టీ అని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా మహాసభల జయప్రదానికి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలన్నారు. ప్రజలు, కార్మికులు, శ్రేయోభిలాషులు అందరూ సహకరించి 15వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ సర్దార్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి, కే.మల్లేష్ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కడారి నాగరాజు, సంతోష్, పార్టీ నాయకులు రమేష్, బాలమని, అజయ్, రామవ్వ, యాదగిరి, సిద్దవ్వ, భిక్షపతి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.




రాజన్నా..ఈ నేల నిన్ను మరవదన్నా

నవతెలంగాణ-కొల్చారం

దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని సోమవారం మండలంలోని చిన్నఘణపూర్, రాంపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డితోపాటు జిల్లా అధ్యక్షుడు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్, మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి, సోమన్న రవీందర్ రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా చిన్నఘణపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాంపూర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో లబ్ధిచేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు గజిని వెంకట్ గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకుడు మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సావిత్రి రెడ్డి, రాంరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గడ్డమీది నర్సింహులు, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి అనిల్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో స్థాయిలో నిలిచిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకంలో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు.






నవతెలంగాణ-నార్సింగి

స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి, మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపిన ఘనత దివంగత మంత్రి ముత్యం రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఫిషెర్మన్ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు చీగులపల్లి ప్రభాకర్, కుమ్మరి రవీందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.






నవతెలంగాణ-నర్సాపూర్

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు . సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఓ వరం లాంటిది



నవతెలంగాణ-మనోహరాబాద్

మెరుగైన వైద్య చికిత్సల కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఓ వరం లాంటిదని బీఆర్ఎస్ నాయకులు మంచి శ్రీరామ్, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌లు పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో వారి ఆధ్వర్యంలో రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు గౌతోజిగూడ గ్రామానికీ చెందిన పనగారి నాగరాజుకి మంజూరు అయింది. అలాగే పరికిబండ గ్రామపంచాయతీ మధిర గ్రామమైన తుపాకులపల్లి నిమ్మల భాగ్యమ్మ భర్త నర్సింలు, గండి పోచమ్మ భర్త గండి నరసింహులులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆరికంగా ఇబ్బందులు పడే వారు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గోత్రాల స్వామి, మాజీ వార్డు సభ్యులు పెంటమ్మ తలారి నర్సింలు, కుమ్మరి రాజు, మైసయ, బాలేష్, మహేష్, సత్యనారాయణ, ఆనంద్, తుపాకుల పల్లిలో నాయకులు మంచ నర్సింలు, బి నర్సింలు, ఆంజనేయులు, మహేష్, మల్లేష్, అశోక్, శ్రీశైలం, ఎల్లం, భగవాన్, వెంకటేష్, శ్రీరామ్, ప్రవీణ్ సింగ్, మల్లేష్, నెల్లూరు, స్వామి, వినోద్, చింటూ, రాజు, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆబోత్ పల్లిలో భారీ వర్షాలతో కూలిన ఇల్లు




నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీలోని రెండవ వార్డ్ ఆబోతు పల్లిలో ఆదివారం కురిసిన రాత్రి కురిసిన భారీ వర్షాలకు బొగ్గుల సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం నుంచి సహాయం అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి వెంకటేష్, పల్లెర్ల జ్యోతి రవి గుప్తా, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కాంగ్రెస్ నాయకులు గుర్రం రాములు, నర్సింగరావు, అనిల్, ఉమర్, తదితరులు పరిశీలించారు.

భారీ వర్షాలకు కలిగిన నష్టాన్ని అంచనా వేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవ తెలంగాణ-హవేలి ఘనపూర్

జిల్లాలో భారీ వర్షాలకు వరద నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణనష్టం, పంట నష్టం, శాఖల వారీగా జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వలన వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు.జిల్లాలో ఇప్పటివరకు 165 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని తెలిపారు. పంచాయతీరాజ్ 09 రోడ్లు ,ఆర్ అండ్ బి-11 రోడ్లు దెబ్బతిన్నాయని నివేదికలు అందజేశారని తెలిపారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక చెరువు, ఒక కెనాల్ బ్రిజ్ అయినట్లు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు 07 పాక్షికంగా దెబ్బతిన్నాయని విద్యాశాఖ అంచనా వేశారని తెలిపారు. పాపన్నపేట మండలం కొంపెల్లి గ్రామంలో ఒక పశువు మృతి చెందిందని, జిల్లాలో 223 ఇండ్లు పాక్షికంగ దెబ్బతిన్నట్లు అంచనా వేశామని తెలిపారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ,ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు, హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత జడ్పీ సీఈవో, డిపిఓ ను ఆదేశించారు.వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో ఎల్లయ్య జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి శ్రీరామ్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో వార్డుల పరిశీలన

- మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్

నవతెలంగాణ-తూప్రాన్

పురపాలక సంఘం పరిధిలో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టణంలోని 3వ,4వ,14వ,15వ వార్డుల యందు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించి వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తూప్రాన్ పెద్ద చెరువులోకి వచ్చే నీటి కాలువలను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ఎవరూ బయటకు రావద్దని, అత్యవసరమైతేనే బయటకు రావాలని ప్రజలకు కరెంట్ పోల్స్‌ని ఎవరు ముట్టుకోవద్దన్నారు.






తూప్రాన్ మున్సిపాలిటీలో భారీ వర్షాల కారణంగా ఏదైనా ప్రమాదం జరిగితే మున్సిపల్ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లలో పెంకుటిల్లలో పూరి గుడిసెలో ఎవరు వర్షాలు తగ్గేంత వరకు ఉండరాదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దిన్, 3వ వార్డు కౌన్సిలర్ సత్యలింగం, కౌన్సిలర్ లక్ష్మీబాయి నర్సోజి,కాంగ్రెస్ నాయకులు బొల్లు నాగులు,అనిల్,ఉమర్, సత్యనారాయణ, మరియు ఆర్పీలు, వార్డ్ ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

- మాజీ ఆత్మకమిటి డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు




నవతెలంగాణ- కొల్చారం

అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ మేరకు కట్టుబడి పని చేయాలని కోరారు. అర్హులైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పి దాదాపు 8 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంటి నిర్మాణాలపై ఎలాంటి స్పష్టత లేకపోవడం సోచనీయమన్నారు. ఎంతో ఆశతో నిరుపేదలు శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసముంటున్న క్రమంలో భారీ వర్షాలు కురవడంతో కొన్నిచోట్ల నివాస ఇల్లు కూలిపోవడం జరిగిందన్నారు. దీంతో కొన్ని కుటుంబాలు నివాస గృహాలు లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వర్షాలకు కూలిన నివాస ఇళ్లకు నష్టపరిహారం చెల్లించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, సిద్ధప్ప, దత్తు, శ్రీశైలం, నవీన్, గంగయ్య తదితరులు ఉన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం


- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవెలిఘనపూర్

జిల్లా ప్రజల ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.


పొంగుతున్న వాగులు, చెరువులను సందర్శించిన తహసీల్దార్



నవతెలంగాణ-నార్సింగి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు పొంగి పొర్లుతున్నాయి. సోమవారం మండల తహశీల్దార్ షేక్ కరీం జప్తి శివనూర్, శంఖాపూర్ లోని చెరువులు, కుంటలు, వాగు లను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జప్తి శివునూర్ లో చెరువు నుంచి ప్రవహిస్తున్న నీటి వల్ల ఎలాంటి ఇబ్బందులూ లేవని అన్నారు. సంఖాపూరు చెరువు నుంచి ప్రవహిస్తున్న నీరు సంఖాపూర్ - మెదక్ రోడ్డు పై ఉన్న కల్వర్టు పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తూ వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గమనించారు. కల్వర్టు రోడ్డు కన్నా లోతులో ఉండడం వల్ల ఈ స్థితి ఏర్పడిందని, బ్రిడ్జి నిర్మాణం కొరకు ఆర్ అండ్ బీ ఏ.ఈ విజయ్ తో మాట్లాడగా ఆయన సానుకూలంగా స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి పై అధికారులకు ప్రతిపాదనలు పంపి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కల్వర్టు నుంచి ప్రవహిస్తున్న నీటి వల్ల సంఖాపూర్ పరిధిలో ఉన్న రైల్వే లైన్ పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతానికి రైల్వే లైన్‌కు నీటి ప్రవాహం వల్ల ఎలాంటి ఇబ్బందులూ లేవని అన్నారు. పాత ఇల్లు, పెంకుటిళ్లలో నివాసం ఉంటున్నవారు జాగ్రత్తలు వహించాలని, వీలైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, లేదా తమ దృష్టికి తేవాలని, అధికారులు 24 గం అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, తాము సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని అన్నారు. లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సందర్శనలో తహసీల్దార్ తో పాటు ఉన్నారు.


శిశు మందిర్‌లో సామూహిక అగ్నిహెూత్రం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక అగ్నిహెూత్రం హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ పర్యావరణానికి పరిరక్షించడానికి అగ్ని హెూత్రం హెూమాలు ఎంతగానో తోడ్పడతా యన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో సూర్యోదయం సూర్యాస్తమయం సమయంలో అగ్నిహెూత్రం చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని వివరించారు. విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం అన్ని గ్రామాల్లో అగ్నిహెూత్రం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ , గ్రామ పెద్దలు ఆర్ఎస్ఎస్ బాధ్యులు జహింద్ రెడ్డి, సీతారామారావు, వీరప్ప, సతీష్ గౌడ్, మల్లేశం, గాండ్ల సంగమేశ్వర్, సర్వేశ్వర్, చంద్రశేఖర్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పొంగుతున్న వాగులు, అలుగులు పారుతున్న చెరువులు



నవతెలంగాణ-నార్సింగి : గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని ఖాన్ తలాబ్ (కాముని చెరువు), శంఖాపూర్, జప్తి శివునూర్ చెరువులు నిండుగా మారాయి. గన్నేరు వాగు ఉధృతంగా పారుతుంది. ఆదివా రం సాయంత్రం నుంచి ఖాన్ తలాబ్, శంఖాపూర్, జప్తి శివునూర్ చెరువుల అలుగులు పారుతున్నాయి. మరో రెం డు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లవద్దన్నారు. అలుగుల సందర్శన కోసం వెళ్ళిన ప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నీటి ప్రవాహం వద్దకు, చెరువు లలోకి వెళ్లవద్దని, ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని అధికారులు, నాయకులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
మంగళవారం | 03 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అప్రమత్తం చేసి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ వారి ఆదేశాలతో తడ్కపల్లిలో పర్యటించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ తో కలిసి వర్షాలతో కూలి పోయిన ఇండ్లకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని అధికారులను కోరనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం ఇచ్చామన్నారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తెస్తే వెంటనే అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖలిముద్దీన్, కొంగ సాంబమూర్తి, ఎర్ర మహేందర్, జనార్దన్ రెడ్డి, అజ్మత్, నవీన్ ముదిరాజ్, ప్రవీణ్, తదితరలు పాల్గొన్నారు.

భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చైర్మెన్, కమిషనర్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావద్దని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అలాగే ప్రజ్ఞాపూర్ ఊర చెరువును పరిశీలించి, తగు సూచనలు, సలహాలు చేశారు. అలాగే లోతటు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన మా మున్సిపల్ వారికి వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అక్కడక్కడ డ్రైలను వ్యక్తిగతంగా శుభ్రపరచుకోవాలని తెలిపారు. కౌన్సిలర్స్ బబ్బూరి రజిత గౌడ్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కురాకుల శ్రీనివాస్, ఏయ్ శ్రీధర్ రెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ యాక్ట్ అమలు చేసేందుకు సహకరించాలి

- అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసిన చైర్మెన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ యాక్ట్ అమలు చేసేందుకు పాలకవర్గం సహకరించాలని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వర్షాల నేపథ్యంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ పట్టణంలో ఓపెన్ ప్లాట్లు యజమానులకు నోటీసులు జారీ, ఓపెన్ ప్లాట్ ప్లాట్లను చదును చేసుకోకపోతే వారిపై మున్సిపల్ యాక్ట్, నూతనంగా నిర్మిస్తున్న భవనాలు, పాత భవనాలు డ్రైనేజీ పై వరకు నిర్మా ణం సెట్ బ్యాక్ చేయడంపై వివరించారు. వర్షాలు పడటం వల్ల నీటి నిల్వలు పెం "గడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిల్ సమావేశంలో తెలిపారు. అందరూ సహకారంతో పట్టణంలో మున్సిపల్ యాక్ట్ అమలు చేసి సమస్య లేకుండా చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్ చైర్మెన్ అనిత, కౌన్సిలర్స్ బొజు రమాదేవి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- డీఈవో శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో గల కస్తూర్బా బాలికల పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, ఉపాధ్యాయుల బోధన విధానం, భోజన వసతులు, పిల్లల ఎదుగుదలకు కావాల్సిన పోషక ఆహారం తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వసతులను పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగు నీరు, ల్యాబ్, లైబ్రరీ తదితర సదుపాయాల కల్పన విషయాలను పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడే విధంగా, చదువులో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు రూపొందించేలా, శాస్త్రీయ ఆలోచన పెంపొందించుకునేలా తయారు చేయాలన్నారు. అండర్ వెయిట్‌లో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి ఎదుగుదలకు అవసరమైన పౌష్టిక ఆహారం, మెడికల్ సదుపాయాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలను రోల్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.

భారీ వర్షాలకు పంట పొలాల్లోకి నీరు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న, వరి పంట పొలాల్లోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరుతుంది. శని, ఆదివారం, సోమవారం కురిసిన వర్షాలతో గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేవ్‌పూర్, మర్కుకు, కొండపాక, కుకునూరు పల్లి తదితర మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఆదివారం 10 సె.మీ, సోమవారం 6 మి.మీ వర్షం నమోదయింది. కురుస్తున్న వర్షానికి పంటలతో పాటు ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. పంటలు మురిగి పోయే అవకాశం ఉందని రైతులు వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకుపోగా మురిగినీటిని బయటకు తీసుకెళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో పలు వీధులు జలమాయంలోనే ఉన్నాయి. 16వ, 6వ, 15వ, వార్డులు పూర్తిగా నీటితో నిండిపోయాయి. మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలుగా జెసీబీల ద్వారా కాలువలు తీసి నీటిని పక్కకు పంపిస్తున్నారు. ప్రధాన రోడ్ల గుండా మీరు ఇంకా పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది. రాకపోకలకు ప్రజలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కమిషనర్ నరసయ్యలు జలమయమైన కాలనీలను కౌన్సిల్ సభ్యులతో కలిసి పరిశీలన చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ నరసయ్య తెలిపారు.

పాత చెరువుకు గండి కొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

- చెరువును పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ పాత చెరువు అలుగుకు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి గండి కొట్టారు. సోమ వారం ఈ విషయం తెలుసుకున్న నీటిపారుదల ఏఈ అభిలాష్, మర్కుక్ తహసీల్దారు ఆరిఫా, మర్కుక్ ఎస్ఐ దామోదర్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం గండి కొట్టిన అలుగును రైతుల సహాయంతో ఎదవిధిగా పెట్టారు. చెరువు అలుగుకు గండి ఎవరు పెట్టారనే విషయాన్ని అక్కడున్న రైతులను, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. చెరువు ఆనుకుని ఉన్న రైతులే ఈ గండి కొట్టి ఉంటారని ఆదికారులు ఒక్క నిర్ధారణ కోచ్చారు. చెరువును ఆనుకుని ఉన్న రైతుల వివరాలు సేకరించాలని ఆదికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, చెరువు లస్కర్, రైతులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

సాహసం జిల్లా అధ్యక్షుడుగా కానుగుల రమణాకర్

- ప్రకటించిన సాహసం రాష్ట్ర అధ్యక్షుడు డా.ముప్పారం ప్రకాశం



నవతెలంగాణ-గజ్వేల్

సాహసం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పదేళ్ల తెలంగాణ ప్రజల స్థితిగతులు అనే అంశంపై జిల్లా సదస్సు అనంతరం సామాజిక హక్కుల సంఘం(సాహసం) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడుగా కానుగుల రమణాకర్‌ను సాహసం రాష్ట్ర అధ్యక్షుడు డా.ముప్పారం ప్రకాశం ప్రకటించాడు. తదనంతరం కానుగుల రమనకర్ మాట్లాడుతూ సామాజిక హక్కుల కోసం నిలబడెందుకు ఈ అవకాశం ఇచ్చినందుకు సాహసం రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సిద్దిపేట జిల్లాలో సామాజిక హక్కుల కోసం మరిన్నీ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా పరిధిలో ఎక్కడ సామాజిక హక్కులు కాలరాస్తారో అక్కడ ప్రజల వైపు సాహసం ఉంటుందని తెలిపారు.

ఎస్‌టీపీని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

చింతల్ చెరువు వద్ద గల ఎస్‌టీపీ (మురుగు నీటి శుద్ధి కర్మాగారం)లో పట్టణంలోని ఇళ్ళ నుంచి వచ్చే మురుగు నీరు శుద్దీకరణ విధానాన్ని మున్సిపల్ కమిషనర్ అశ్రిత కుమార్ పరిశీలించారు. సోమవారం కమ్మర్లపల్లిలోని వాటర్ పంప్ హౌజ్‌ల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురుగు నీటిని 100 శాతం శుద్ధి చేయడం, వ్యవసాయ అవసరాల కోసం శుద్ధి చేసిన నీటిని తిరిగి ఉపయోగించడం జరుగుతున్నదనీ తెలిపారు. కమ్మర్లపల్లిలోని వాట ర్ ట్రీట్మెంట్ ప్లాంట్ , పంప్ హౌజ్‌లో నీటిలో మడ్డీనీ తొలగించే అలం ఎంత శాతం వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నీటిని క్లోరిన్ చేసే ట్యాంకులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అన్వేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత పాల్గొన్నారు.

ఇండ్లు కూలిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

భారీ వర్షాలతో ఇల్లు కూలిన, నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని 35వ వార్డు బీఆర్ఎస్ నాయ కులు శ్రీహరి డిమాండ్ చేశారు. సోమవారం 35వ వార్డులో ఆయన పర్యటించి, వర్షాలతో నష్టపోయిన వారి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో నష్టపోయిన వారందరికీ సహాయం అందిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

రైతులు పంటల సంరక్షణ చర్యలు చేపట్టాలి

- పంట పొలాల్లో పిచికారి చేయరాదు
- తోర్నాల ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎస్ శ్రీదేవి, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్





నవతెలంగాణ-సిద్దిపేటరూరల్, గజ్వేల్, రాయపోల్

భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుంచి మురుగు నీటిని తీసివేసి మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా నిలిపివేయాలని తోర్నాల ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎస్ శ్రీదేవి, గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల నుంచి పంటల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు పంటలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.

భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుంచి మురుగు నీటిని తీసివేయాలి

రాబోవు రెండు రోజులలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.

వరి: ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉంది. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి రైతులు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. అలాగే కాండం కుళ్ళు రావడానికి కూడా అవకాశం ఎక్కువ, 2. 5 గ్రా. కార్బెండజిమ్, మ్యాంకోజెబ్ శిలీంద్రనాశక మందును లేదా ఒక మిల్లీలీటరు మైసిన్ వాలిడామైసిన్ కానీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అగ్గి తెగులు కూడా రావడానికి అవకాశం ఎక్కువ ఉంది. తెగులు గమనించినట్లయితే 0.6 గ్రాముల ట్రై సైక్లోజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. రెండవ దఫా యూరియాని వేసుకోవడానికి అనుకూలమైన సమయం. బ్యాక్టీరియా ఎండాకు తెగులు గనుక ఆశించి ఉన్నట్లయితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదు లేదా వేసుకోవడం వాయిదా వేసుకోవాలి.

పత్తి: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం.మీ దూరంలో పాదులు తీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను. ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పిండి నల్లి రావడానికి అవకాశం ఎక్కువ, ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా రెండు మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు కొరకు 2. 5 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజెబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మొక్కజొన్న: అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పంట మోకాలు ఎత్తు నుండి జల్లు కట్టే దశ వరకు ఉంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత మోకాలు ఎత్తు దశలో ఉన్నా పంటకు 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఏపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత వర్షాధార పంటకు పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్‌ను వేసుకోవాలి. బ్యాక్టీరియా కాండంకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఎక్కువ నివారణ కొరకు బ్లీచింగ్ పౌడర్ ను 5 కిలోలు వేసుకోవాలి. కత్తెర పురుగును కూడా గమనించుకుంటూ అవసరమైనట్లయితే 0.3 మిల్లీ లీటర్ల క్లోరైంటిని పోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ప్రస్తుత వర్షాల నుంచి పంటలను రక్షించుకోవచ్చని వారు పేర్కొన్నారు. రైతులు సలహాలు, సూచనలు మేరకు తోరణాల వ్యవసాయ పరిశోధన స్థానాన్ని సంప్రదించాలని అన్నారు

పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం

- మాజీమంత్రి షబ్బీర్ అలీ



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి అధిష్టానం గుర్తించి, సముచిత స్థానం ఇస్తుందని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేసే వారిని అధిష్టానం గుర్తించి ఎప్పుడో ఒకసారి గుర్తింపిస్తుందని అన్నారు. గజ్వేల్‌లో కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు ఉన్నారని వారికి సముచిత స్థానం దక్కిందని చెప్పారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని ఇదే మాదిరిగా గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి సాధించాలని కోరారు. రైతు రుణమాఫీ దేశంలోనే మంచి గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పేదల పక్షాన నిలబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పార్టీ నాయకులు నక్క రాములు గౌడ్, సురేష్ సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయి పట్టణ ప్రణాళిక అధికారులను నియమించాలి

- తిరుమల గార్డెన్ పై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పూర్తిస్థాయి పట్టణ ప్రాణాలిక అధికారులు లేకపోవడం వల్లె భారీ వర్షాలతో హుస్నాబాద్ పట్టణం అతల, కుతలం అవుతుందని, వెంటనే హుస్నాబాద్‌కు పూర్తిస్థాయి పట్టణా ప్రణాళిక అధికారులను నియమించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం హుస్నాబాద్ బీఎస్పీ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకపోవడం, ఇష్టానుసారంగా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకునే వారు లేకుండా పోయిందన్నారు. హుస్నాబాద్ ఇరిగేషన్ శాఖ ఎఫ్‌టీఎల్ పరిధిలో తిరుమల గార్డెన్ నిర్మిస్తే ఏ రకంగా ఎన్వోసీ ఇచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. హుస్నాబాద్‌లో హైడ్రాకు సపోర్టుగా కాంగ్రెస్ నాయకులు ర్యాలీ తీశారు. కానీ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న తిరుమల్ గార్డెన్‌ను కూలగొట్టవలసిందిగా మంత్రి దృష్టికి తీసుకు పోలేదన్నారు. పట్టణంలో ఉన్న పరిస్థితులను మంత్రి నిశితంగా పరిశీలించాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

భావితరాలకు దిక్సూచి చెరుకు ముత్యం రెడ్డి



నవతెలంగాణ-తొగుట

అభివృద్ధిలో దుబ్బాక నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపిన మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి భావితరాలకు దిక్సూచి అని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ముత్యం రెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకుని తుక్కాపూర్ గ్రామంలో గల స్మృతి వనంలో శ్రీనివాస్ రెడ్డి తల్లి చెరుకు విజయలక్ష్మి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తూంకుంట నర్సారెడ్డి లతో కలిసి ముత్యం రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యం రెడ్డి ముందు చూపుతో కూడవెల్లి వాగు పై 20కి పైగా చెక్ డ్యాంలు నిర్మించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. కూడవెల్లి పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోకుండా నేడు ఏ చెక్ డ్యాం చూసినా జల కళతో నిండిపోయిందని కొనియాడారు. తారు రోడ్లు, మండలానికి ఒక మార్కెట్ యార్డు, మహిళా భవనాలు, గిడ్డంగులు, మోడల్ స్కూల్ బిల్డింగులు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముత్యం రెడ్డి ఆశ య సాధనకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, దుబ్బాక నియో జకవర్గ కోర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం 4న మట్టి వినాయకుల పంపిణీ


- అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు కొర్తివాడ లక్ష్మణ్



నవతెలంగాణ-సిద్దిపేట

పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా తమ వంతుగా సిద్దిపేటలో 7వేల మట్టి గణపతులను పంపిణీ 4న చేస్తున్నామని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు కొర్తివాడ లక్ష్మణ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి సిద్దిపేటలో మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, సిద్దిపేటను స్ఫూర్తిగా తీసుకొని గత ఏడాది జీహెచ్ఎంసీ లక్ష మట్టి విగ్రహాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. రానున్న వినాయక చవితి సందర్భంగా పట్టణంలో ఈ బుధవారం కొత్త వెంకటేశ్వర దేవాలయం వద్ద ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీ రఘునందన్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ లు హాజరు కానున్నట్లు తెలిపారు. సిద్దిపేట ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి కార్యదర్శి నేతి కైలాసం, గౌరవ అధ్యక్షులు ఉప్పల భూపతి, పబ్లిసిటీ ఇంచార్జ్ గ్యాదరి పరమేశ్వర్, పీఆర్ఓ కుమ్మరికుంట రమేష్, కోశాధికారి మధుసూదన్, కార్యవర్గ సభ్యులు పోశెట్టి శ్రీనివాస్, పాల్గొన్నారు.

మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి కుమార్ (46) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సోమవారం మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి రూ, రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చేబర్తి మాజీ సర్పంచ్ ద్రబాగు ఆశోక్, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, నాయకులు జాలని బాలనర్సయ్య, తోట అంజనేయులు, కొండ గాలేష్, సత్యం, తదితరు లున్నారు.

భారీ వర్షాలున్నాయి బయటకు రావద్దు

- పెడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు
- అజాగ్రత్తగా ఉండవద్దు జాగ్రత్తలు పాటించాలి.
- గజ్వేల్ ఏసీపీ కే.పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గత రెండు రోజులుగా గజ్వేల్ నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని గజ్వేల్ ఏసీపీ కే. పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ ప్రజలకు కురుస్తున్న వర్షాల పట్ల సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరమైతే తప్ప రోడ్లపై కి రావదన్నారు. రోడ్ల పై తిరిగి ప్రమాదాల బారిన పడవద్దని కోరారు. వరదనీరు భారీగా వస్తుందని ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతుందని సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, జలపాతాలు, పొంగు తున్నాయని ఎవరు వాటి వద్దకు వెళ్లి సెల్ఫీలు ఫోటోలంటూ సాహసం చేయవద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీగా ఉన్న వృక్షాలను గమనిస్తూ ఉండాలన్నారు. అత్యవసర సమయంలో ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే మీ వాహనాల కండిషన్, వాటి టైర్లు ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. రోడ్ల పై అధికంగా వరద నీరు ఉన్న చోట వాహనాలను నిదానంగా, జాగ్రత్తగా వెళ్లాలన్నారు. అత్యవసర సమయా ల్లో 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఏది ఏమైనా ఈ వర్షాలు కురుస్తున్న సమయంలో బయటకు రాకుండా ఇండ్లలో ఉండడమే సురక్షితమన్నారు.

మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రి వర్ధంతి

- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి, మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ వైయస్ఆర్, చెరుకు ముత్తరెడ్డిలు గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారని తెలిపారు. 108, 104 వాహనాలను తీసుకువచ్చి పేదలకు ప్రభుత్వ వైద్యని మరింత చేరువ చేశారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి దక్కుతుందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఉమ్మడి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపిన ఘనత ముత్యంరెడ్డికి దక్కుతుందని తెలిపారు. కూడవెళ్లి వాగు పైన చెక్ డ్యాములు,సబ్ స్టేషన్లు,గోదాములు, బస్ డిపో,మోడల్ బస్ స్టేషన్లు, గ్రామీణ రోడ్లు, మోడల్ స్కూల్స్ , ప్రైమరీ హెల్త్ సెంటర్లు,డ్వాక్రా భవనాలు అనేక రంగాల్లో దుబ్బాకను అభివృద్ధి పరిచి దుబ్బాక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత ముత్యం రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సా గౌడ్, ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచ్లు, మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూతురి సుమలత, సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కమటం మల్లేషం, వివిధ గ్రామ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్
- పాలమాకుల హాస్టల్‌లో తనిఖీ



నవతెలంగాణ -నంగునూరు

విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్‌హెచ్ ఎం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో నంగునూరు మండలం పాలమాకుల షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని ఆయన డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో విద్యార్థులకు వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని వార్డెన్ గణేష్‌కు సూచించారు. హాస్టల్‌ను ఎప్పటికప్పుడు స్థానిక వైద్య సిబ్బంది తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పరిసరాల శుభ్రతతో పాటు వంటగది విద్యార్థుల గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, రాజగోపాలపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సరిత ,హెచ్ఈఓ స్వామి , సూపర్వైజర్ అనురాధ, హాస్టల్ వార్డెన్ బి.గణేష్, ఏఎస్ఎంపద్మ, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు దాసరి పవన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉదయం స్థానిక వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అభయ జ్యోతి మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి, అన్నదానం చేసినట్లు తెలిపారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణాలో రానున్న రోజుల్లో పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండిపల్లి కృష్ణ, భానుచందర్ గౌడ్, సిరి, చరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడి గేదే మృతి



నవతెలంగాణ-నంగునూరు

పిడుగుపాటుకు పాడి గేదే మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. అక్కెనపల్లి గ్రామానికి చెందిన సుద్దాల మహేష్ తండ్రి సుధాకర్ తన పాడి గేదెను వ్యవసాయ పొలంలో రోజు మాదిరిగానే కట్టేసి ఆదివారం సాయంత్రం ఇంటికి వెళ్ళాడు. పాడి రైతు మహేష్ సోమవారం ఉదయం పాలు పితికేందుకు వెళ్లి చూడగా పాడి గేదే మృత్యువాత పడింది. సుమారు రూ.80 వేల విలువగల పాడి గేదే మృత్యువాత పడడంతో పాడి రైతు ఆవేదనకు గురై రోదించాడు. ఈ విషయాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగంకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకుని పంచునామా నిర్వహించారు.

కేజీబీవీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి కేజీబీవీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొమురవెల్లిలో ఉన్న కేజీబీవీలో సర్వే నిర్వహించారు. అనంతరం రంజిత్ రెడ్డి ప్రశాంత్ మాట్లాడుతూ కొమురవెల్లిలో ఉన్న కేజీబీవీ భవనం చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాలని, విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల కింద రూ.100 ఇస్తున్నారని దాన్ని రూ 300 లకు పెంచాలని కోరారు. హిందీ సోషల్ సబ్జెక్టు టీచర్లని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కేజీబీవీని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మండల అధ్యక్షురాలు అత్తిని హారిక సౌమ్య కావ్య మౌనిక పాల్గొన్నారు

గుంతల రోడ్లను పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

- ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



మల్లన్న ఆలయానికి వచ్చే రోడ్లన్నీ గుంతల మయమయ్యాయని, ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే రోడ్లను బాగు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి కమాన్ నుంచి కొమరవెల్లికి వచ్చే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మండల నాయకులు తేలు ఇస్తారి, ఆముదాల రంజిత్ రెడ్డి, ఆరుట్ల రవీందర్, ఎల్లయ్య, సార్ల యాదయ్య, తాడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

- ప్రజ్ఞాపూర్ పార్థీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.
- వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



అన్నదానం మహా దానం అని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని పార్థీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నాపూజ నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, కొమురవెల్లి సుధాకర్, దొంతుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అమావా స్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ పార్థీశ్వర స్వామి ఆశీర్వాదం ఉండాలని కోరారు. పుట్టు లింగం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమావాస్య అన్నదానం నిర్వహించారు. క్రమం తప్పకుండా ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య నాయకులు, పాల్గొన్నారు.

అక్కన్నపేట ఖుషి వైన్స్‌లో కల్తీ మద్యం

- కల్తీ బీర్స్ అమ్ముతున్న వైన్స్ యజమానులు.
- వైన్స్‌ను సీజ్ చేయాలని ధర్నా చేసిన నాయకులు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రంలోని ఖుషి వైన్స్‌లో కల్తీ మద్యం అమ్ముతు న్నారని గిరిజన నాయకులు భూక్య సుధాకర్ అన్నారు. ఆదివారం రాత్రి కస్టమర్ కొన్న బీర్ బాటిల్‌లో చెత్తతో పాటు, బీర్ బాటిల్ మూత కూడా ఉందని అన్నారు. అంతేకాకుండా ఖుషి వైన్స్ లో మద్యం కూడా కల్తీది అమ్ముతున్నారని తెలియజే శారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు, ఎక్కువ ధరకు మద్యంను విక్రయిస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు కూడా చూసి చూడనట్టు వదిలేయడంతో వైన్స్ యజమానులు ఆగడాలు పెరిగిపోయాయని, ఇప్పటికైనా ఖుషి వైన్స్ లో సోదాలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులకు వినతి పత్రం అందించారు. లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రైనా నాయక్, రమేష్, కుమార్, టైగర్ శ్రీను, నరేష్, తదితరులు, పాల్గొన్నారు.

పెద్ద చెరువు మత్తడికి గండి కూడిపిన అధికారులు

నవతెలంగాణ-సిద్దిపటరూరల్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ పెద్ద చెరువు మత్తడి కి గండి పడటంతో గమనించిన స్థానికులు సమాచారం అందించడంతో అప్రమత్తమైన అధికారులు తహసీల్దార్ హరి కిరణ్ ,ఎంపీడీవో మురళీధర్ శర్మ ,ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ రాఘవపూర్ పెద్ద చెరువు సందర్శించి జేసీబీ, గ్రామస్తులు సహాయంతో చెరువు మత్తడి గండిని మట్టితో పూడ్చారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇల్లు వర్షానికి తడిసి 11 ఇండ్లు కూలిపోవడం జరిగిందని ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షం వల్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని శిథిలవస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండరాదని తాత్కాలికంగా పక్కా భవనంలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెరువులు, వాగులు నీటితో నిండి ఉన్నాయి రోడ్లు చెరువు కట్టలు తెగిపోయే అవకాశం ఉందని ప్రజలు బయటకు రావద్దని సూచించారు. గ్రామ పరిధిలో సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

- దుబ్బాక సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-మిరుదొడ్డి



శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దుబ్బాక సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండలం బొంపల్లి పోలీస్ స్టేషన్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా యువకుల ప్రజా ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు చేసిన వారు తప్పనిసరిగా విద్యుత్, పోలీస్ స్టేషన్ పరిమిషన్ తీసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కల్పిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో భూంపల్లి ఎస్సై హరీష్ పోలీస్ సిబ్బంది హరికృష్ణ, రాజిరెడ్డి, నాగేశ్వర్ రావ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

నవ తెలంగాణ-కొండపాక, సిద్దిపేట అర్బన్


ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ పోలీసులు సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులతో కలిసి సోమవారం పట్టుకున్నారు. సోమవారం ఉదయం కొండపాక మండలం నాగుల బండ సమీపంలో ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి వద్ద హైదరాబాద్ వెళుతున్న ఇసుక లారీని పట్టుకున్నారు. లారీ డ్రైవర్ సంతోష్, యజమాని భాస్కర్ లు కలిసి లారీలో హైదరాబాద్‌కు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ఇసుకతో వెళ్తున్న లారీని పట్టుకొని పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నట్టుగా గుర్తించారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, రేషన్ బియ్యం తరలిస్తే చట్టరీత్యా నేరమని పోలీసులు పేర్కొన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవ తెలంగాణ-దుబ్బాక



స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడు ఎస్ఎన్ చారి చెప్పారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో స్వర్ణకార సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎస్ఎన్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా దుర్సోజు భాస్కర్ చారి,పంచన ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాళిదాస్ చారి,కోశాధికారి మారోజు వీర్రాజు, సహాయ కార్యదర్శిగా మారోజు నగేష్ చారిలతో కూడిన నూతన కార్యవర్గం సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు, కార్యవర్గానికి పట్టణ స్వర్ణకారులు శుభాకాంక్షలు తెలిపారు.



మర్కుక్‌లో జల కళ

నవతెలంగాణ-మర్కుక్

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని చేబర్తి , కాశిరెడ్డి పల్లి, మర్కుక్, ఇప్పగూడెం, పాతూరు, తదితర గ్రామాలలో చెరువులు, కుంటలు నిండి పొంగి పొర్లుతూ, జల కళ సంతరించుకుంది. దీంతో వృద్దులు, చిన్న పిల్లలు ఈ వర్షాలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శనివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి టమాట, మిర్చి, తదితర కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతినగా అన్నదాతలకు భారీ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మర్కుక్ తహసీల్దారు అరిఫా, ఎస్ఐ దామోదర్, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, మండల స్థాయి అధికారులు అప్రమత్తమై ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి మహా గర్జన

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నడిపే వసతి గృహాలకు సొంతభవనాలు నిర్మించాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి మహాగర్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ తెలిపారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, 10న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకులాలో సమస్యలు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం చేయాలని కోరే విద్యార్థులపై వేధిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకి, సంక్షేమ వసతిగృహాలకు, స్వంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల పైగా స్కాలర్ షిప్స్,ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, యూనివర్సిటీ లను అభివృద్ధి చేసి, తక్షణమే వైస్-ఛాన్సలర్స్ ను నియమిం చాలని, ఖాళీలను భర్తీ చేయాలనీ పలు డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొం డం సంజీవ్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి భరత్, పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్, భాను, అజయ్ పాల్గొన్నారు.

నిండుకుండలా చెరువులు..చల్లబడిన వాతావరణం

- వర్షాలకు తెగిన పలు గ్రామాల రోడ్లు
- నిండిన చెరువులు, కుంటలు





నవతెలంగాణ-కొండపాక

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలన్నీ జలమయమయ్యాయి. పలు గ్రామాల రోడ్లు తెగిపోయాయి. పలు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లోని చెరువులు నిండి ఆలుగు పారుతున్నాయి. మండలంలోని దుద్దెడ, బందారం, అంకిరెడ్డి పల్లి, సిర్సనగండ్ల దమ్మక్కపల్లి తదితర గ్రామాల్లోని చెరువులు మత్తడి ఆలుగు పారుతున్నాయి. ఏనాడు నిండని చేరువుల్లోకి సైతం నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన రోడ్లువరుసగా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల రోడ్లు ధ్వంసమయ్యాయి. బందారం గ్రామంలో రోడ్డు మరమ్మత్తు పనులు మధ్యలో నిలిచి పోవడంతో వర్షానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. దుద్దెడ నుంచి దర్గా వెళ్లే రోడ్డు తెగి ప్రమాదకరంగా మారింది. దుద్దెడ నుంచి అంకిరెడ్డిపల్లి కి వెళ్లే రోడ్డు తెగిపోయింది.

నవతెలంగాణ-నంగునూరు

భారీ వర్షాల కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. శని, ఆదివారాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. శనివారం అంతం తమాత్రంగానే కురిసిన వర్షానికి తోడు ఆదివారం ఉదయం నుంచి వర్షం దంచికొట్టింది. కొన్ని రోజుల నుంచి వర్షాలు లేక పత్తి, మొక్క జొన్న పంటలు పండే అవకాశం లేకుండా పోయిందని రైతులు తెలిపారు. కొన్ని పంటలు వర్షాలు లేక ఎండుముఖం పట్టాయి. నీరున్న రైతులు పంటలు కాపాడుకున్నారు. బోర్లు, బావులు లేని రైతులు రోజు ఆకాశం వైపు చూశారు. వరిసాగు చేసిన రైతులు సైతం వర్షాల కోసం ఎదురు చూశారు. రెండు రోజుల నుంచి కరుస్తున్న వర్షాల వల్ల రైతుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరవుల్లో, చెక్ డ్యామ్ ల్లో వర్షపు నీరు చేరింది. వర్షాకాలంలో ఎండలు విపరీతంగా ఉండటం వల్ల ఉక్కపోతలు ఎక్కువయ్యాయి. ఈ వర్షంతో వాతావరణ పూర్తిగా చల్లబడింది.రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ బి.సరిత పేర్కొన్నారు.



రుణమాఫీ కోసం కుటుంబ నిర్ధారణ తప్పనిసరి





నవతెలంగాణ-గజ్వేల్



ప్రతి రైతు రేషన్ కార్డును పరిశీలన చేస్తున్నమని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ తెలిపారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్, ముత్రాజ్పల్లి, ప్రజ్ఞాపూర్, క్యాసారం, జాలిగామ, సంగుపల్లి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతు రుణమాఫీ చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి ఇంటిని పరిశీలిస్తున్నమని కుటుంబాల ప్రకారం సర్వే చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతు రుణమాఫీ ఉంటే తప్పకుండా మాఫీ అవుతాయని అని చెప్పారు. రెండు లక్షల పైగా ఉండే ఆ విషయమే ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన అన్నారు. ఏవో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

రెండు లక్షల రుణమాఫీ కోసం కుటుంబ నిర్ధారణ తప్పనిసరని దుబ్బాక డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మల్లయ్య తెలిపారు. సోమవారం తొగుట రైతు వేదికలో రైతు రుణ మాఫీ కోసం కుటుంబ నిర్ధారణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రెండు లక్షల రుణమాఫీ కాలేని రైతులు కుటుంబ నిర్ధారణ తప్పనిసరి చేయించుకోవలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్, విస్తారన అధికారి రాజేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

రేషన్ కార్డు లేక రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు, కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని దుబ్బాక డివిజన్ ఏడిఏ మల్లయ్య సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనసాగుతున్న కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒకరికి ప్రభుత్వం రూ.2 రుణమాఫీ చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు లక్షల లోపు రుణాలు రైతుల ఖాతాలో జమ చేశారు. రుణమాఫీ పొందని రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండు లక్షల పైన రుణాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేవని వెల్లడించారు. ఆదేశాలు వచ్చిన వెంటనే రైతులకు తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లేశం, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతు చేస్తుండగా ఆపరేటర్‌కి షాక్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా ఔట్సోర్సింగ్ ఉద్యోగికి కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి ఈ సంఘటన గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని అక్కారం గ్రామానికి చెందిన మెతుకు శివ గత ఆరు నెలలుగా ప్రజ్ఞాపూర్ పరిధిలోని విద్యుత్ శాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం విధుల్లో నిమగ్నమైన శివకు శ్రీగిరిపల్లి వద్ద విద్యుత్ బ్రేక్ డౌన్ అయిందని సమాచారం వచ్చింది. బ్రేక్ డౌన్‌పై అధికారులకు సమాచారం అందించాడు. అధికారులు అక్కడికి వెళ్లి మరమ్మత్తులు చేయాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు శ్రీగిరి పల్లి స్టేజి వద్ద బ్రేక్ డౌన్ అయిన కరెంటు పోల్ ఎక్కాడు. మరమ్మత్తులు చేద్దామని వైరు ముట్టుకోగానే కరెంటు షాక్ తగిలి కరెంటు పోల్ నుంచి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించి ప్రజ్ఞాపూర్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా శివ పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గజ్వేల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

దివంగత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వైయస్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు అన్ని రకాలుగా అవకాశాలు ఇవ్వడంలో చూపెట్టిన చొరవ, మార్గదర్శకత్వనికి ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. వైయస్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, మండల అధ్యక్షుడు బంకు చందు, కౌన్సిలర్‌లు చిత్తారి పద్మ, కోమటి స్వర్ణలత, చల్లగొండ కృష్ణదేవరావు నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్: దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనునిత్యం ప్రజల కోసం పనిచేశారని కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం వైయస్ఆర్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల బాగోగుల గురించి పరితపించే మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. రైతులకు రుణమాఫీ అనే కార్యక్రమాన్ని దేశంలోనే మొట్టమొదట ప్రారంభించిన వ్యక్తి అన్నారు. పేద, బడుగు, బలహీన, వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను కులమత బేధాలు లేకుండా అమలు చేశారన్నారు. అలాంటి వ్యక్తి ప్రజల కోసమే సమస్యలు తీర్చే క్రమంలో తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. వృద్ధులకు పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలు జీరో వడ్డీ రుణాలు, ఆ కాలంలో ఆయన ప్రతిపాదించినవేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంటేరు నరేందర్ రెడ్డి, సర్దారఖాన్, గాడిపల్లి భాస్కర్, సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు: సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సలీం, గజ్వేల్ యూత్ విభాగం అధ్యక్షుడు కడపల కృష్ణారెడ్డి, యువ సీనియర్ నాయకుడు చింతకింది రాజు ఆధ్వర్యంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్మెంట్, వంటి సంక్షేమ పథకాల ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడపల నరసింహారెడ్డి, టెంటు రాజు, సత్యనారాయణ గౌడ్, బుడిగే సంజీవులు, తీగుళ్ల కుమార్, నదీమ్, వాజిద్, తూర్పుంటి రాజు, బుడిగే మహేష్ తదితరులున్నారు.

నవతెలంగాణ-వర్గల్ : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీల అభ్యున్నతి లక్ష్యంగా ఉపాధి హామీని వర్తింపజేసి పట్టెడన్నం అందించిన మహనేతగా అయన గుర్తింపు పొందినట్లు చెప్పారు. ఆలాగే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ వివిధ పథకాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపగా, విద్యా వైద్యం, రవాణా, పరిశ్రమలు తదితర రంగాలకు పెద్దపీటవేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నేతలు మహేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అజీస్ భాయ్, కిషన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: బడుగు బలహీన వర్గాల ప్రజలకు రూ.2 కిలోల బియ్యం, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, మహిళ స్వశక్తి సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, ఆరోగ్య శ్రీ పథకంతో పాటు 108, 104 ఉచిత వైద్య సేవలు, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల సంక్షేమాని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.

నవతెలంగాణ-నంగునూరు: స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నంగునూరులో వైఎస్సార్ చిత్రపటానికి, మగ్దుంపూర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెండు చోట్ల వేర్వేరుగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని చేపట్టారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, టీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి.ఇమ్రాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఆరోగ్య శ్రీ, 104, 108, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, సాగునీరు అందించేందుకు జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్వహించిన ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు పాలెపు కనకయ్య గౌడ్, బోజు రాములు, బడుగు సదానందం, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచాయని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంకిత భావంతో పనిచేసే నాయకులను ప్రజలు మర్చిపోరన్నారు. మిరుదొడ్డి మండలం చెప్యాల- అల్వాల వైయస్ రాజశేఖర్ రెడ్డి, చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్ చిత్రపటానికి, ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి, ఆరోగ్యశ్రీ, 108 పథకాలను, ఇలాంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చిన గొప్ప నాయకుడు వైయస్ఆర్ అని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం ముత్యం రెడ్డి చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఆయన చేసిన పనులు రైతులు పేద ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిలు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం, పలువురు పాల్గొన్నారు.



నవతెలంగాణ-చేర్యాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం కాంగ్రెస్ చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి, ముస్త్యాల యాదగిరి, పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, నల్ల నాగుల వెంకటా చారి, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, యూత్ స్టేట్ జనరల్ సెక్రటరీ పూజల గోపి కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలీముద్దీన్, కౌన్సిలర్ రియాజ్, నాయకులు సాకి ఆనంద్, బుచ్చి రెడ్డి, ఎల్లం యాదవ్, మంద పాండు, సాంబమూర్తి, మిద్దె రవి, మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, గియాసుద్దీన్, జనార్దన్ రెడ్డి, చెంది శ్రీనివాస్, అజమాత్, రషద్, ప్రవీణ్, వనజ, సంతోషి, కవిత, దుర్గ ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి కొండపాక మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావు, మాజీ ఎంపీటీసీలు చింతల సాయిబాబా, రెడ్డమైన రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ బూరుగుల సురేందర్ రావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

బోర్ పైప్ లైన్ లీకేజీ అవుతున్నా పట్టించుకోరా?

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మున్సిపాలిటీ కేంద్రం 12వ వార్డులోని గత మూడు నెలల నుంచి బోర్ పైపు లైన్ లీకేజీ అవుతున్నా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని అంబటి నర్సయ్య తెలిపారు. గుంత తీసి ఒకటి రెండు సార్లు మున్సిపాలిటీ సిబ్బంది తూతూ మంత్రంగా మరమ్మతు లు చేసి చేతులు దులిపేసుకున్నారని, సరిగా పైప్ ఫిటింగ్ చేయకపోవడం వల్ల లీకేజీ అవుతూనే ఉందన్నారు. లీకేజీ కాకుండా మర మ్మతులు చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్య లు తీసుకొని పైప్ లీకేజీకి మర మ్మతు చేసి తీసిన గుంతను పూడ్చాలని కోరారు.

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ కౌన్సిలర్

నవ తెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్రిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్ రియాజ్, నాయకులు సాకి ఆనంద్, పయ్యావుల ఎల్లం, ఆలకుంట మహేందర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పలు వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు నిండి మురికి నీరు బయటకు వస్తున్నాయని, వార్డుల్లో పర్యటించాలని ఆయనను కోరినట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం



నవ తెలంగాణ-సిద్దిపేట

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ రేవతి అన్నారు. సోమవారం కేసీఆర్ నగర్ లోని బస్తీ దవఖానను ఆకస్మికంగా సందర్శించి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాల మూలంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో అన్ని గ్రామాల్లో అత్యవసర సేవలు అందించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీరు నిలవడం ద్వారా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని, ప్రతి ఇంటి పరిసరాల్లో డ్రైడేను పాటిస్తూ, నీటి నిల్వలను తొలగించాలని, దోమల వృద్ధిని నివారించాలని, ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. జ్వరంతో బాధపడుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించి మందులను వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కృష్ణ, డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మద్దూరు



వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. దూల్మిట్ట తహసీల్దార్ మధుసూదన్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని దుబ్బ తండా గ్రామంలో ఆయన పర్యటించి చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని చింతల తండా చెరువు పూర్తిగా నిండేందుకు వచ్చిందని ఆయన తెలిపారు. చెరువు నిండేందుకు ఉండడంతో నేటి కాలువకు అడ్డంగా ఉన్న కట్టను తొలగించమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నీలకంటేశ్వరుడి పల్లకి ఊరేగింపు

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పట్టణ కేంద్రంలోని నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో శ్రావణమాసం ఆఖరి సోమవారం సందర్భంగా నీలకంటేశ్వరుడి పల్లకిని దుబ్బాక పురవీధుల గుండా ఊరేగించారు. సభ్యుల భజనలు, కీర్తనల మధ్య భక్తి ప్రపత్తులతో ఊరేగింపు కొనసాగింది. ఈ ఊరేగింపులో నీలకంఠం సమాజం అధ్యక్షుడు మర్గల సత్యానందం,కార్యవర్గ సభ్యులు, 20వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య, సమాజ సభ్యులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువజన నాయకులు

నవతెలంగాణ-తొగుట



సామాజిక సేవలు ఎన్నో చేస్తూ యువజన నాయకులుగా గ్రామంలో పేరు తెచ్చుకున్న భానుచందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న ప్రజా పాలనకు ఆకర్షితులై దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కో ఆర్డి నేటర్ చెరుకు విజయ్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు అక్కం స్వామి, మండల ఉపాధ్యక్షులు అనిల్, సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, పాతుకుల వెంకటేశం, రాములు, గణేష్, స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు బెజ్జన బోయిన ప్రవీణ్, సాజిద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



నవతెలంగాణ- రాయపోల్ : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులు, చెక్ డ్యామ్‌లు మత్తళ్ల దుంకుతున్నాయి.ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. రోడ్ల పై నీళ్ల నిలవకుండా,చెట్లు, రోడ్డు తెగిపోతే అధికారుల చర్యలు తీసుకోవాలి. పాత గోడలు, ఇల్లు కూలిన దగ్గర ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. చెరువులు, వాగులు ఉప్పొంగుతున్నాయని వరద ప్రవాహాన్ని చూసేందుకు ప్రయత్నించ రాదు. విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు,మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. తెగిపడిన, వేలాడుతున్న విద్యుత్ తీగలను తాకరాదు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద శబ్దం వచ్చిన విద్యుత్ మరమ్మతులు ఉన్న సంబంధిత శాఖ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. చెరువులు, కుంటలు, వాగులు వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగడానికి అత్యుత్సాహం చూపి ప్రమాదాల బారినపడవద్దన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే కంటే అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

అజాగ్రత్త వద్దు అప్రమత్తంగా ఉండాలి

- **మున్సిపల్ కమిషనర్**

నవతెలంగాణ-దుబ్బాక

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అజాగ్రత్త వహించొద్దని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ సూచించారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 17,18 వార్డుల్లో ఆయన పర్యటించారు. రోడ్ల పై వంగి విరిగిపడ్డ చెట్లను ,మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగింపజేశారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా రోడ్లకు అడ్డంగా, విద్యుత్ వైర్లపై చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడినా..అలాగే జనావాసాల్లో శిథిలావస్థకు చేరిన, కూలిపోయిన ఇండ్ల సమాచారాన్ని మున్సిపల్ అధికారులకు తెలపాలని కోరారు. కమిషనర్ వెంట బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



మాకు సహకరించిన ఎంపీకి రుణపడి ఉంటాం

- **బాధిత కుటుంబీకులు సీత బాల్ లక్ష్మి కిషన్**

నవతెలంగాణ-తొగుట

ఎంపీకి రుణపడి ఉంటామని సీత బాల్ లక్ష్మి కిషన్ అన్నారు. సోమవారం చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, పాగాల బాల్ రెడ్డి తో కలిసి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును కలిసారు. తొగుట మండల కేంద్రానికి చెందిన సీతాబాల్ లక్ష్మి కి ఇద్దరు కవల పిల్లలు జన్మించారు. వారికి ఆరోగ్య సమస్యలు రావడంతో వైద్యానికి కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. ఇద్దరి కుమారులకు మొత్తం బిల్లు 20 లక్షల 30 వేలు కట్టామని ఇంకా రూ. 13 లక్షల 88 వేల బిల్లు కట్టాలని కిమ్స్ ఆసుపత్రి వాళ్ళు తెలిపారు. మా వద్ద రూ. 13 లక్షల 88 వేల బిల్లు కట్టలేమని బాధిత కుటింబికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం మేము ఎంపీ దృష్టికి తీసుక వేళ్ళమని చెప్పారు. స్పందించిన ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు కిమ్స్ యజమాన్యంతో మాట్లాడి బాధిత కుటింబికులు అంత బిల్లు కట్టలేరని రూ.3 లక్షలు కడతారని యజమాన్యానికి చెప్పారని వివరించారు.



అనంతరం బాధిత కుటింబికులు మాట్లాడుతూ 104 రోజులకు మా కుమారుని డిశ్చార్జ్ చేసి మా సొంత గ్రామానికి తీసుకు వెళ్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. మాకు సహకరించి మా ఆర్థిక ఇబ్బందిని తెలుసు కుని కిమ్స్ వైద్యులతో యజమాన్యంతో మాట్లాడి న ఎంపీకి మేము రుణపడి ఉంటామని సీతా బాల్ లక్ష్మి కిషన్ ధన్యవాదాలు తెలిపారు.

పంటల రక్షణపై అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట

అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను సంరక్షించుకునేందుకు రైతులు కొన్ని పద్ధతులు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం నందారం, రామవరం, చౌటకుంట తండాలో నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ పంట పొలాల్లో పేరుకుపోయిన మురుగునీటిని తీసివేయాలన్నారు. తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. వరి పంట ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉంటుంది కాబట్టి, బ్యాక్టీరియా, ఎండ ఆకు, అగ్గి తెగులు కూడా సంభవించే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని అన్నారు. కాబట్టి 0.6



గ్రాముల ట్రై సైక్లోజోల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. ముంపుకు గురైన పత్తి పంట త్వరగా కోలుకోవడానికి 19: 19: 19 లేదా 13-0-45 లేదా 10 గ్రాముల యూరియా లీటర్ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. మొక్కజొన్న వేసిన రైతులు అధిక వర్షాల వల్ల నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్నీ ఊదా రంగులోకి మారే అవకాశం ఉంటుందని, కాబట్టి పంట మోకాలు ఎత్తు నుంచి జల్లు కట్టే దశలో ఉన్నందున 19-19-19 లేదా 20 గ్రాముల డీఏపీ మందును లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ప్రవీణ్, రైతులు లింగాల కనుకయ్య, , లింగాల స్వప్న, లింగాల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో సోమవారం పోలాల అమావాస్య సందర్భంగా పోచమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, సీనియర్ నాయకుడు శ్రీహరి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని అకాల వర్షాలు కురవడం నిలవాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో అందరూ బాగుండాలని



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, గోలి సంతోష్, అంతునూరు శివకుమార్, కొమురవెల్లి రమేష్, జగ్గయ్యగారి శేఖర్, సిద్ది నవీన్, ఆర్యవైశ్య మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మర్పడగ క్షేత్రంలో సోమవతీ అమావాస్య పూజలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శ్రావణ మాసం అమావాస్య సోమవారం కలిసి రావడంతో సోమవతీ అమావాస్యను పురస్కరిం చుకుని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు హరినాథశర్మ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం అయింది. క్షేత్రం ఆవరణలోని రావిచెట్టు వద్ద



శివపార్వతుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం అమావాస్య కలిసి రావడం విశేషమైన పర్వదినమని క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ అన్నారు. గ్రహణసమయంతో సమానమైన సోమవతీ



అమావాస్య రోజున చేసే జపం,తప, దానములు విశేష ఫలితాలనిస్తాయని చెప్పారు .ముఖ్యంగా మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల సత్సంతాన ప్రాప్తి సౌభాగ్యం చేకూరుతాయని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్ర మంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇండ్లలో ఉండకూడదు

నవతెలంగాణ-నంగునూరు



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని పంచాయతీ కార్యదర్శి చంద్రకళ పేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నంగునూరు గ్రామ పంచాయితీ లో చెరువులు, కుంటలు లోతట్టు ప్రాంతాల రోడ్లను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు.

భారీ వర్షాలతో కూలిన ఇండ్లు

ఆదుకోవాలంటున్న బాధితులు

ప్రత్యేక చర్యలు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రెండు రోజులుగా కురుస్తు న్న భారీ వర్షాలతో హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాలలో 13 ఇండ్లు కూలయి. మండలంలోని పొతరం ఎస్ లో 2 , మహ్మదాపూర్ లో 2, జిల్లాలగడ్డ లో 1, కుచనపల్లిలో 1,రాములపల్లిలో 1,తోటపల్లిలో 6 ఇండ్ల రేకులు గోడలు నేలమట్టమయ్యాయి. తాము ఉంటున్న ఇండ్లు భారీ వర్షాలతో కూలిపోయాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. గ్రామాలలో భారీ వర్షాలతో కూలిన ఇండ్ల వివరాలను సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలో 13 ఇండ్లు పాక్షికంగా కూలినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. గ్రామాలలో కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు పెట్టారు. కూలిన ఇండ్లల్లో ఉండకుండా మరోచోట ఉండేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు కావల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

